బ్రహ్మశ్రీ కంఠాగాట సీతారామయ్యగారి సన్నిధియందు.
సమర్పించు ప్రణామపూర్వకముగ.
రా. అ. కృ. శ.
12. 3. 43

శ్రీ

శాలివాహన
గాథా సప్తశతీ సారము.

VEMANA ANDHRA BHASHA NILAYAM
HYDERABAD

ఆంధ్రీకర్త:
రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

శ్రీ సాధన ముద్రాశాల,-అనంతపురము.

బ్రహ్మశ్రీ కంభంపాటి సీతారామయ్యగారి సన్నిధియందు
సమర్పించు ప్రణామాంజలులు.

రా. అ. కృ. శ.
12-3-43

శ్రీ

శా లి వా హ న
గా థా స ప్త శ తీ సా ర ము.

VEMANA ANDHRA BHASHA NILAYAM
శ్రీ వేమన
ఆంధ్ర భాషా నిలయము
HYDERABAD

ఆంధ్రీకర్త:
రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

శ్రీ సాధన ముద్రాక్షరశాల,—అనంతపురము.

"అవినాశిన మగ్రామ్య
మకరోత్సాతవాహనః
విశుద్ధజాతిభిః కోశం
రత్నైరివ సుభాషితైః"

(సాతవాహనుఁడు, శుద్ధమైన జాతిగల రత్నములవంటి సుభాషితములచే, ఎన్నఁడును నశింపని - గ్రామ్యము కాని - కోశమును రచించెను.)

(హర్షచరిత్రమున బాణభట్టు)

ఆంధ్రీకర్త మనవి.

మూలమును గూర్చియు తత్స్వభావమును గూర్చియు నేఁజెప్ప వలసినది—చెప్పఁగలిగినది—అంతయు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి ప్రస్తావనలో నుదాహరింపఁబడిన నాలేఖయందుఁ గలదు.

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి యభిమానమును నాకృతజ్ఞతతో సరితూఁచుటకు నా కిష్టములేదు. అది దీనిమేరను మీఱినది. అనారోగ్యస్థితి యందున్నను పనుల—కార్యములున్నను అడిగినవెంటనే వారు దీనికి ప్రస్తావన వ్రాసియిచ్చి నన్ను ధన్యుని జేసిరి.

ఇఁక దీనినింత యందముగా, శీఘ్రముగా—విలంబమైయున్న నది నాతప్పుగాని వారిది గాదు—అన్ని యనుకూలములను గల్పించి ముద్రించి యిచ్చిన శ్రీ సాధన ముద్రాశాలాధికారులన్ననో అన్నివిధముల మావారు. వారికి బహిరంగముగా కృతజ్ఞతను జూపఁబ్రయత్నించుట స్నేహాభిమానముల విలువను కొంచె పఱచుటయే యగును.

మైసూరు
ప్రజోత్పత్తి, భాద్రపద
కృష్ణ ౧. శా. శ. ౧౮౫౪

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

ప్రస్తావన.

ఈ గ్రంథమును రచించిన శ్రీ అనంతకృష్ణశర్మగారిని గూర్చి ప్రశంసింపఁబూనుట యధిక ప్రసంగము. వీరు ఆంధ్రసాహిత్యలోకమున సుప్రసిద్ధులు. సంస్కృత విద్యాపారీణులు. సంగీత కళాకోవిదులు. ఒక పాండిత్యమే గాక రసికత్వము సంపూర్ణముగ వహించిన ధన్యులు. ముఖ్యముగా నాకెంతయు మిత్రులు. వీరు మొట్టమొదట నాతోఁ బరిచయము చేసినది సుమారు ౨౦ ఏండ్ల క్రిందట. అప్పుడు వయసున చిన్నవారయ్యు పాండిత్యమున ప్రగల్భులై యుండిరి. కొంతవఱకు పాండిత్య పరాయణులును. అయినను వారి సహజ సౌమనస్యమును, ఒకించుక బహుశః నాయొక్క ప్రోత్సాహమును జేరి సరససాహిత్యమునకుఁ బ్రేరేపించినవి. అప్పటినుండియు వీరు రచించిన గ్రంథములన్నియు ఆనంద వాహినీ తరంగములు. "మీరాబాయి"యు "తార"యు నిందునకు నిదర్శనములు. భావనాశక్తియందే కాదు. విమర్శనక్రియ యందును వీరు అసాధారణ ప్రజ్ఞకలవారు. వీరు రచించిన ఎఱ్ఱన్న నాచన సోమన్నల తారతమ్యనిరూపణము అమోఘమైన వ్యాసము. వేమన్నపై వీరు వ్రాసిన గ్రంథము ఇప్పటి వచన

గ్రంథములలో నగ్రగణ్యము. ఇది గ్రంథమనుట కంటె కావ్యమనుట ఇంకను నిజము. అట్టినా ఈ గాథాసప్తశతీసారమును ఆంగ్లీకరించుట నా యొక్క రసజ్ఞతకును మన భాషకును గురుత్వ మాపాదించు కార్యము.

ఏ పరిస్థితులయందు గ్రంథములు రచింపఁ బడినవో అవి కొంతకుఁ గొంత మనకు తెలిసిన గాని వాని స్వారస్యమును సంపూర్ణముగ గ్రహింపఁ జాలము. నాకు ఈ గ్రంథ విషయమైన చరిత్ర జ్ఞానము సర్వశూన్యము గావున దానిం గూర్చిన ప్రశ్నలను వేసి శ్రీ శర్మగారినే ఇదులు చెప్ప మంటిని. తమ శోధనలచేఁ దేలిన విషయములను సమగ్రముగ వారు నాకు నివేదించిరి. ఆలేఖ నే యిందుదాహరించుచున్నాను:—

"......ఈ గ్రంథము ప్రాకృతభాషలో ఆర్యా వృత్తములలో వ్రాయఁబడినది. ౭౦౦ పద్యములు గలిగి ఏడు శతకములుగా విభాగింపఁ బడినది. ఒక్కొక పద్యమును స్వతంత్రమై పరస్పర సంబంధము లేనిదనుట స్పష్టమే. ఇట్టి వానికి 'గాథలు' అని వ్యవహారము......... దీనిని సంగ్రహించిన వాఁడు శాల, హాల, సాతవాహన, శాలివాహన, సాలాహణ, ఇ-

త్యాది నామములుగల ఆంధ్రరాజు. ఇతఁడు శకారాతియగు విక్రమాదిత్యుని సమకాలికుఁడైన కుమ్మరి వారయనియు, ఇరువురికిని జరిగిన యుద్ధములో విక్రమార్కుని జంపి చక్రవర్తియై రాజ్యమేలెననియు వాడుకకథ ప్రసిద్ధమే. విక్రమార్కునికి ప్రతిగా ఇతని పేరను ఒక శకమేర్పడి దక్షిణదేశమందింకను ప్రచారమం-దున్నదిగదా. క్రీస్తుపూర్వము మొదటి శతకము నడుమ విక్రమ శకమును, క్రీస్తు తరువాత మొదటి శతకము తుదిని శాలివాహన శకమును ప్రారంభమగుచున్నవి. క్రీ॥ శ॥ ఎని-మిదవ శతకపు బాణభట్టు ఇతనిని పేర్కొని యున్నాఁడు. అతనికన్న ప్రాచీనమైన వా-త్స్యాయన కామసూత్రమున ఇతని పేరుల్లే-ఖింపఁబడియున్నది. చరిత్ర శోధకులు ఇతనిని ౧, ౨, ౩, శతాబ్దములకు వేఱువేఱుగా వేయుచున్నారు. అనేకులితనిని మొదటి శతకము వాఁడనియే నమ్ముచున్నారు.

దీనికి సంస్కృత ప్రాకృతములందు ప్రసిద్ధమైన పేరు 'గాథా సప్తశతి'. కాని 'శాలివాహన సప్తశతి' యనియు వాడుక గలదు. "నూ నూఁగు మీసాల నూత్న యౌవనమున శాలి

హాహేసన సప్తశతి నాడివిరి" అని శ్రీ నాథుడు వ్రాసెను. అతని యాంధ్రీకరణము మన దౌ-ర్భాగ్యముచే - లేక నా భాగ్యముచే - నశించినది. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు తాము యిట్టి ఆ గ్రంథమున్నట్లు సూచించినారు......(ఇది గాక శాలివాహనుని విజయములను దెలుపు 'లీలావతి'యను ప్రాకృత కావ్యము లభించిన దనియు ప్రకటించుచున్నామనియు వారు బహిరంగపఱచినారు) కీ॥ శే॥ వంగూరి సుబ్బ రావుగారు తమ శతక కవుల చరిత్ర యుపో-ద్ఘాతములో - ఎక్కడనుండి సంపాదించిరో కాని - శ్రీనాథుని శాలివాహనసప్తశతిలోనిదని యీ క్రింది పద్యము నుదాహరించినారు.

'ఉ. వారణసేయఁ దావగోన
వా, నవవారిజమందుఁ దేటి క్రో
వ్వారుచునుంట నీవెఱుఁగ
వా, ప్రియ వా తెఱగంటిఁ గంటి క
వ్వారికిఁ గెంపురాదె, తగ
వా మగవారల దూఱ, నీ విభుం
డారసి నీనిజం బెఱుఁగు
నంతకు నంతకు నోర్వు నెచ్చెలీ!'

"కాని యిప్పటి సప్తశతి ప్రతిలో దీనికి మూలమైన

ప్రాకృత గాథ కానరాదు. ఇప్పుడచ్చైన ప్రతి కిని అందందులభించు వ్రాత ప్రతులకును పద్యముల సప్తశత సంఖ్య యొక్కటైనను తారు మారులు చాలకలవని తెలియవచ్చుచున్నది. ప్రతులలోని పద్యములన్నియుఁ జేర్చిన సుమారు రెండువేల పద్యములగునఁట! ఒక పండితుఁడు దీనిని నూతనముగా సంస్కరించి ప్రకటింపఁ బ్రయత్నించుచున్నాఁడని వినికి.

“సర్వజ్ఞచక్రవర్తి, వీరనారాయణుఁడు — ఇత్యాది బిరుదులు గల కొండవీటి పెదకోమటి వేమ భూపాలుఁడు — శ్రీనాథకవి కాశ్రయదాత — ఈ సప్తశతిలోనుండి సారమైన నూఱు పద్యములనేఱుకొని సంస్కృతమున వ్యాఖ్యానము చేసినాఁడఁట. ‘కోట్లకొలఁది గాథలనుండి హాలుఁడు ఏడువందలు సంగ్రహింపఁగా నే నిప్పుడందును సారభూతమైన నూఱింటి నేర్చి టీకను వ్రాసితి’నని యతఁడు చెప్పుకొన్నాఁడట. (ఆంధ్రపత్రిక, శుక్ల సంవత్సరాది సంచిక, పుట ౮౬లో శ్రీ అమరవాది హనుమచ్ఛాస్త్రి గారు.) కాని నేదానిని జూడఁగలుగలేదు.

“ఇప్పుడు ప్రకటింపఁబడిన గ్రంథమందలి యేడు వందల పద్యములపైకి సుమారు నాలుగు

వందల పద్యములను కర్తలపేర్లు నాగ్రంథ ముందుదాహరింపఁబడినవి. తక్కినవి తెలియ లేదు. ఒక్కొక్కఁడు వ్రాసినవి పెక్కు పద్యములు గలవు. అందులో సంగ్రహకర్తయగు హాలభూపతియే వ్రాసినవి పెక్కు గలవు. తక్కినవారిలో ఎందఱు సమకాలికులో ఎందఱు ప్రాచీనులో తెలియు మార్గములు లేవు. ప్రవరసేనుఁడను వాని పేర కొన్ని గాథలు ఈ నా సంగ్రహమందు చూడవచ్చును. ప్రవర సేనుఁడనువాఁడు ప్రాకృత భాషయందే కంద ములతో వ్రాసిన 'సేతుబంధము' అను ప్రసిద్ధ ప్రాచీన కావ్యమొకటి కలదు. ఇతఁడితఁడే కావచ్చును. సేతుబంధకర్త కాలమును మనకు స్పష్టముగా తెలియదు. కాని క్రీ॥ 7వ శతాబ్ద-మునకంటె ప్రాచీనుఁడని నిశ్చయముగా తెలియు-ను. ఇదిగాక హాల మహారాజు యొక్క ఆస్థాన పండితుఁడగు శ్రీ పాలితుఁడు అతనిచే చాల పూజలు గొన్నాఁడని వేఱొకచోఁ జెప్పఁ బడినది. ప్రకృత గాథా సంగ్రహములో పాలిత కవిపేరఁ గొన్ని గాథలున్నవి. 'బృహత్కథ' యను పైశాచభాషాగ్రంథమును రచించిన గుణాఢ్యపండితుఁడు సాతవాహనుని యాస్థాన

మందుండెనని కథా సరిత్సాగరమునఁ దెలియ వచ్చును. ఈగాథా కవులలో రోహా, రేవా, మాధవీ, అణులచ్ఛీ, అసులద్ధీ, పహాయీ, ససిప్పహా, నాథా, అను ఎనమండ్రు స్త్రీలు గలరనుట ఆకాలపు స్త్రీల గౌరవమును పురుషుల యౌదార్యమును సూచించు విషయము.

"ఇందలి పద్యములలో అనేకములు ప్రస్తావ వశముగా చెప్పఁబడిన చాటు పద్యములే యనవలసియున్నది. ఆకాలపు ప్రాకృత వాఙ్మయమంతయు ముక్కాలు మువ్వీసము నష్టమై యుండుటచే ఇందలి కొన్ని పద్యములే గ్రంథములనుండియైనను ఎత్తి కూర్పఁబడినవా యను విషయము నిర్ధరింప వీలులేదు.

"ఇప్పుడు నేను ప్రకటించు పద్యములన్నియు ఆంధ్రీకరణములేకాని నాసొంతపు రచన యొక్కటి యును లేదు. నేను జేసినదంతయు ఆయేడు నూర్లలో నాయభిరుచికి నచ్చినవాని నేఱు కొనుట, మూలభావమును చెడనీయక తెలుఁగులోఁ బెట్టఁ బ్రయత్నించుట—ఇంతే......"

ప్రాకృతభాషలో పుంఖాను పుంఖములుగ గొప్ప కావ్యములును శాస్త్రములును ఉండెననుట నిర్వివాదము. ఆభాషచేసిన దురదృష్టము అది

బౌద్ధమతమునకు ఆలవాలముగా నుండెనట. ఆపాప పరిహారార్థము వైదిక మత పునరుద్ధారకులు దానిని త్రవ్వి అందున్న పుస్తకములు మంటఁగలిపిరి. కొన్ని మాత్రము ఈమారణ తంత్రమునుండి తప్పించుకొన్నవి. మఱికొన్నింటి స్వరూపము చీనా, తిబెత్తు (త్రైవిష్టప) భాషలలో లీనమై యున్నందున నిర్మూలము కాలేదు. భాగ్యవశమున ఈ గాథలును మనపాలికి నిలిచినవి.

ప్రాకృతములు జన సామాన్యములో వ్యవహరింపఁబడుచుండిన భాషలు. ఇప్పటి దేశభాషలం బోలినవి. వ్యావహారిక భాషయందు వ్రాయఁబడిన వేమన్న పద్యములఁ బోలిన గ్రంథములు ఎట్లు సామాన్యప్రజల జీవితముం బ్రదర్శించునో అట్లే ప్రాకృత కావ్యములును బ్రదర్శించుచుండెనేమో. సిద్ధాంతముగఁ జెప్పలేము. కథా సరిత్సాగరమందు మన పురాణకథలు లేవు. రామాయణ భారత వీరుల ప్రస్తావనయు ఇంచుమించు సున్న. ఇంద్రాది దేవతలును అట్లే కానరారు. మొత్తముమీఁద దేశీయుల దైనందిన జీవితమే అందు ప్రతిఫలితము. ఊహించి యూహించి యెంత విపరీతాతిశయోక్తులకుఁ బోయినను ప్రపంచ జీవితవాసనను వదలినది కాదు. ఇది

యీ విషయమున ఒక్క శతాబ్దమునకు పూర్వము పాశ్చాత్యులలో ప్రబలియుండిన 'రోమాన్సు' (Romances) లను బోలినది.

ఈ గాథాసప్తశతిలోని అనన్య సాధారణమైన విశేషమేమనఁగా అట్టి విపరీతపుటూహలును వర్ణనములుఁ గూడ నిందులేవు. విషయములు సహజములు. జీవితమునకు యథార్థములు. ఆజీవితము నైతమెట్టిది? ఇందు నాగరక వాసన లేదు మన ప్రబంధములలోని నాగరక వాసన యెట్టిదనఁగా పట్టణములలోని, మురికికాలువల దుర్గంధము. 'వప్రస్థలీచుంబితాంబర'ము లైన పట్టణములు; అందు దినదినమును-అనఁగా అమావాస్యనాఁడు తప్ప-చంద్రునిలోనుండు కాటుకను తీసి కండ్లకు రాచుకొను కన్యామణులు; కామావేశముతో స్త్రీల యంగ పరిశీలనమే ప్రధాన కార్యమై యుండు రాజులు; మోహాతిరేకముచే ఉద్యానవనములో పడి పొర్లుచుండెడు నారీరత్నములు; వారి పచ్చితలంపులు; అంతకంటె పచ్చివియైన మాటలు-ఇత్యాది రోఁత లీగ్రంథమున లేవు. మఱి యిందలిది పల్లెటూరి వాని జీవితము. పొలముల ప్రక్కన గుడిసెలలో నుండు బీదసాదల మనోహరమైన ప్రేమచర్యలు, గుట్టుదాఁచి నర్మ

గర్భముగాఁ బలుకు తీపిమాటలు, చిఱునవ్వుతోఁ జేయు హాస్యములు మొదలైనవి ఇందుఁగలవు. గుడిసెలు, వాననీళ్ళు కాఱుచుండు కష్టాలు, పిండిదంచుట, పొలములలో కృషిచేయుట ఇత్యాదులు ఈరంగములోని ముఖ్యాంశములు. మనసును నీరుగాఁజేయు లీలలనిన ఇందుండునట్టివి. శాంతముగానుండు ప్రేమసాగరమందలి లేఁదరఁగలలో పున్నమ చంద్రుని కిరణములు సోఁకఁ బ్రతిఫలించిన కాంతుల కెనయైనవి దీని యందలి భావములు. ఇందలి భావములు, మాటలు, ఉపమలు మొదలగునవి స్వచ్ఛందముగ నుప్పతిల్లినవి. దూరపు టూహల సహాయముచే బలాత్కారముగఁ బొందింపఁబడినవి యొకటి రెంటికన్న నెక్కువగా లేవు. పద్యములన్నియు భావాంబరమునఁ బ్రకాశించు చుక్కలు. మందహాసమున కన్నులతో సైఁగ చేసి మన భావములను వశపఱచుకొని పైనికి ఆకర్షించునవి. కన్నును మనసును వశపఱచుకొను ఆ కృతులన్న నిందలి స్త్రీలే. స్త్రీప్రకృతికి వన్నెను గౌరవమును గల్పించువారు వీరు. ఆడంబరములు లేనివారు. చీని చీనాంబరములు రత్నాలనగలు కలనైనఁ జూచియెఱుఁగరు. సహజ సౌందర్యోపేతలు. సహజ విలాసభాసితలు. స్వచ్ఛందాను

రాగమను రంగమున వెల్లివిరిసిన భావములను బట్టి ఆటలాడు బాలికలవంటివారు. మఱుఁగు మానము సుకుమారత్వము ఉన్నవి గాని మనసునకు విపరీతముగ వర్తింపరు. వారి మనసులు మంచివిగాన వారి చర్యలును సహజముగను మనోహరముగను ఉండును.

'పువ్వువిల్తు శాస్త్రమర్మము' (ప. ౨) లిందు వివరింపఁబడినట్లు ఏగ్రంథమందునులేదు. 'శాస్త్రమర్మము' అనుటకంటె 'కళామర్మము'లని యుండినచో నింకను బాగుండెడిది.* ఏలనశాస్త్రము జ్ఞాన ప్రపంచమునకుఁ జెందినది. కళఅనుష్ఠానమునకు; అనుభవమునకు శాస్త్రము. శాస్త్రము తెలిసినవాఁడు కళయందసమర్థుఁడుగానుండవచ్చును. కళయందు సమర్థులైనవారు దానికి మూలాధారమైన శాస్త్రము నెఱుఁగని వారుగావచ్చును.

ఈ గ్రంథములోని నాయికలు భాగవత దశమస్కంధములోని గోపికలట్లు ముగ్ధలు. కృత్రిమమనునది యెఱుఁగనివారు. వీరు అనుభవించు సుఖములు, ఆనందములును దినదిన జీవితమును

---

* ఈ సవరణ కృతజ్ఞతతో సంతోషముగా నంగీకరించి యుండును గాని కాలము మీఱినది. 'కామస్య తత్త్వచింతాం' అని మూలము. శా. అ. కృ.

పాలనుండి తీయఁబడిన వెన్న. మానసము —

శృంగారము:—

"ఆ. అడుగుఁ దమ్ములందుఁబడి వేఁడు పతి పైఁబ
చిన్ని కోపరుఁజెక్కు చెలఁగి యాపె,
అలుకయెంత తెగనిదయ్యెను నిల్లాలి
మోమునందు నవ్వు మొలచెనపుడు" (ప. ౪౧)

"ఆ. వంట యింటి పనులనంటిన మసిచేయి
సోఁకియుండఁ జంద్ర సుందరముగ
నింపుగొల్పుచున్న యిల్లాలి మోమును
భర్త నవ్వుచున్నవాఁడు చూచి" (౭)

ఇట్లే౪౮, ౪౯, ౬౧, ౧౮౧, ౧౪౫, ౧౪౬ మొదలగు పద్యములు.

ఇంక అతిశయోక్తులు ఉత్ప్రేక్షలన్న నిక్కపు గదా నిక్కములు!

"తే. పూనియూఁదకు నెఱజాణ! ప్రొయ్యిమీఁద
నలుకగొనఁబోకు; రక్తపాటల సుగంధ
మైన నీయూర్పుఁ జవులకు నాసగొనుచు
పొగలెగయుఁగాని మండదీ ప్రొయ్యినగ్గి"

ఇట్లే ౧౫౯, ౧౭౬, ౫౫౮, ౩౪౦, ఇత్యాది పద్యములు.

పల్లెటూరి జీవితమును బ్రదర్శించు పద్యములలో ఒకటి రెండు మచ్చుకు:—

“ఆ. దొరకకుండ నేఁడు దొరకిన చెంగావి
చీరఁగట్టి కాఁపువారి కోడ
లదిగో! చిన్నదయ్యు నడగక తిరిగెడు
విరివియైన యూరి వీధులందు!” (౧౬౨)

“క. కనుపాపల నరమూయుచుఁ
గొనగన్నులఁ జూచుచుండు కోడలి తెఱఁగుఁ
గని యజమానుఁడు వలద
న్నను తెరువరి మందిరాంగణమున నె విడిసెఁ” (౧౭౧)

మఱియు ౧౦౭, ౧౪౭, ౧౫౬, ౨౦౧, ౨౦౮, ౨౧౧ ఇత్యాదులు.

ప్రకృతి వర్ణనము.—

“క. కలఁగవు కమలంబులు; హం
సలు గదలవు; చూడవమ్మ చక్కఁగ నెవరో
తలక్రిందుగ నాకాశము
నిలిపినవార త్రే! చెఱువు నీళులలోనఁ” (౫౯)

ఇంకను ౧౯౭, ౨౪౪, ౩౦౯, ౩౨౩, మున్నగు పద్యములు.

నర్మవచనములు —

“ఆ. కనులు గానరాని కటికి చీకటి రేయి;
వలసపోయె మగఁడు; వట్టియిల్లు;
దొంగ లెవ్వరైన దోతురు సుమ్మి; ని
ద్రింపవలదు పక్కయింటివాఁడ!” (౨౧౮)

ఇట్లే ౧౦౦, ౧౧౮, ౨౨౭, ౨౫౫ ఇత్యాదులు.

భావమును అకస్మాత్తుగా త్రిప్పుట.—

“తే. కలికి! సాజంబుగా నిండుఁగనుల వానిఁ
జూచెదవుగాని క్రీఁగంటఁ జూడకమ్మ;
అతనిఁ జక్కఁగఁ జూచినయట్టులగును;
నీవునొక ముగ్ధవనుచు మన్నింత్రు జనులు” (౧౫౩

ఇదేరీతిని ౧౫౨, ౨౩౪, ౨౪౦, ౨౫౬, మున్నగునవి.

అపురూపమైన అనన్వయాలంకారము —

“ఆ. చక్కఁదనము గలుగు చానలు జగములో
నెందఱున్న నేమి? యింత వినుము—
ఒడలి చెలువునందు నెడమ సగంబుతోఁ
గుడిసగంబె సాటిగూడుఁ జెలికి” (౧౯౨)

ఉపమతో శ్లేషించినట్లుండుట దీనియందలి యనన్య సాధారణమైన గుణము.

ఒక్క శృంగారమే కాదు ఈగ్రంథమందు దొరకురసము. భర్తృహరి, వేమన మొదలగు వారికి మార్గదర్శకములో యనునట్లుండు పద్యములనేకములు గలవు—

“ఆ. కలహములను గూడ నెలికిరా వాత్మలో
సమసిపోవు సాధుజనులు విన్న
మఱుఁగుమాట లొక్కమాఱుగ నాయువు
గడచినప్పు డగ్గిఁ గాలుఁగాని” (౨౦౮)

ఇట్టివే ౨౭, ౮౮, ౧౪౪, ౧౪౬, ౧౯౩ మున్నగు పెక్కుపద్యములు.

కాఁపువారికి వసంతమునకంటె వానకాలము ఎక్కువ హృద్యము. వర్షర్తువును గూర్చిన యిం-దలి కొన్ని పద్యములఁ దిలకింపుఁడు—

“ఆ. చూడు వింధ్యశిఖరి సొబగు! వర్షర్తు ల
క్ష్మిపయోధరములు మేనుసోఁక,
అన్నికడల మొలచుచున్న లేఁబచ్చిక
గుంపుపేరఁ బులకరింపఁ దొడఁగ” (౩౩౨)

ఇట్లే ౩౨౩, ౩౩౩, ౩౩౬, ౩౮౩ ఇత్యాది.

రసబంధురమైన పద్యముల నన్నిటిని బీఠి-కలోఁ బ్రదర్శింపఁ జూచినయెడల వేఱుగా గ్రంథ

మునే ముద్రింపవలసి చర్వితచర్వణమగును. భారతము "ప్రీతి పర్వరసాస్పద" మందురు. ఇది ప్రతిపద్యరసాస్పదము. విరహామును ఎందఱో వర్ణించియున్నారు. ఈ పద్యమెంత దుఃఖజనకమో యెంత సహజమో చూడుఁడు—

"ఆ. ప్రీతిపాత్రమైన పెండ్లాము వచ్చిన
యింటి పాడుసూచి యేడ్వలేక,
చనుఁడు పొలము విడిచి పనిలేకయున్నను
పాపరుండు, కాఁపువాఁడు గంటె!" (౧౧౧)

ఇఁక ప్రతిదిన జీవిత తంత్రమునకు ఈపద్య మెంతమంచి సూత్రమో అరయుఁడు—

"ఆ. సుగుణవంతురాలు, సుందరి, నిజమది;
నేను పనికిరానిదాన నిజము;
కాని యొక్కమాట; దానిఁబోలఁగలేని
వారలెల్లఁ జావవలయు నేమి?" (౫౭)

దొరకినది గంభీరముగా ననుభవింపుము. ఊరక కొసరనేల?

మనవారిలో ఆశుకవిత్వమున్నదిగాని మొత్తముమీఁద ఆ పద్యములలో చమత్కారము పాండిత్యము ప్రకటనకు వచ్చినంత ఘనముగా రసము రాలేదు. ఈసప్తశతిని జదువునప్పుడు నేను

చిన్ననాఁడు విన్న యీపద్యము స్మరణకు వచ్చినది.

"జొన్నచేనిలోన సొగసుకత్తెను జూచి
నిన్నటాళనుండి నిద్రరాదు;
దాన్ని నన్నుగూర్చి దయజూపు మాధవా
పొన్నపూలుదెచ్చి పూజసేతు"

ఒక్క పద్యములోననే హృదయ ప్రపంచమున భూకంపము పుట్టినట్లు చేయువారలలో జపాను దేశీయులు ప్రథములు. ఇట్టి కవితారచన వారిలో పారంపర్యముగ వచ్చిన సనాతన కళ. ఒకానొక స్త్రీ తనకొడుకు చావునకు విలపించిన విధము వినుఁడు—

"తే. తుమ్మెదలఁబట్టుచు మఱచి తొలఁగి యెటకుఁ
బోయినాఁడొకో నేఁడు నాముద్దుకొడుకు!"

జపానులో బాలుర క్రీడలలో తుమ్మెదలను బట్టుట యొకటి. చిన్న బిడ్డలు నిద్రపోయినట్లు శాంతముగ మరణింతురు. ఈ బిడ్డయు నేతొంబ ఱయు నియ్యెక ఆటకుంబలె వెళ్ళినాఁడా? ఆఁకలి పొద్దెఱుంగనివారు బిడ్డలు. కావున నింటికి వేళకు రాకపోయెనా? దారితప్పెనా? మఱియు మృత్యువు కట్టకడపటి స్థితియని ప్రేమ యంగీకరింపదు. సావిత్రి యట్లుచేయలేదు. ఎవ్వరును

చేయరు. పునస్సమాగమము సిద్ధించునను స్థిరమైన యాశయుండును. తమ్మువదలఁ బెట్టిపోఁబోయిన కొడుకు మరలవచ్చును. తల్లిని దలఁచుకొని రాకుండునా? ఎప్పుడు వచ్చునోయని తల్లి హృదయము వేఁగుచున్నది. ఎప్పుడైన నొకప్పుడు వచ్చుననుట సత్యము. ప్రేమ యమృతత్వము. సముద్రమున కంటె లోఁతైనది యీపద్యము. అనఁగా హృదయమెంతలోఁతో అంతలోఁతు. ధ్వనియను గుణమున్నదని మన సంప్రదాయము ప్రకారము చెప్పవచ్చును; హృదయమునందలి ప్రతి ఆక్రోశము యొక్కయు ప్రతిధ్వనిగూడ! అరబ్బులును ఇట్టి కవిత్వమునఁ బ్రవీణులు.

ఒక్కపద్యమే వ్రాయవలయును. అది మెఱుఁగుఁదీఁగవలె మనలఁ గ్రమ్మియుండు నంధకారమును ఒక్కక్షణము పోఁద్రోలి నూతనలోకమును హఠాత్తుగ గోచరింపఁజేయవలయును. ఆ లోకము ఒక్క నిమిషము మాత్రమెదుట నున్ననేమి? దాని రామణీయకము జీవమునంతయు నాక్రమించి చచ్చువఱకును తదేకధ్యానములో మునుఁగునట్లొనరించును. అట్టిదియు కవిత. గుణము ప్రధానము. రాశి కాదు.

ఈ గాథాసప్తశతి బౌద్ధయుగమునాఁటి యుత్కృష్టజీవితమును దెలుపుచున్నది. భావములు కోమలములు. వానికిందీటైనది అనంతకృష్ణశర్మగారి శైలి. మధురము; లలితము; రమణీయము. వీరి సరసత్వము అన్నంతకొలఁది పొగడుట అసాధ్యము.

తినుకొలఁది ఆఁకలి! ఇంకను ఇట్టి గ్రంథముల శర్మగారు వ్రాసి తనివిదీర్పఁ బ్రయత్నింపరేని మనకుఁ గష్టము గల్పించినవారగుదురు. ఆ పాపమునకుఁ బాల్పడకుందురు గాత!

పద్మపరిభాష
చిత్తూరు
22—9—31.

కట్టమంచి రామలింగారెడ్డి.

శ్రీ

శాలివాహన

గాథా సప్తశతీ సారము.

తే. అలుక మోయి జేపురించిన యాదిశక్తి
మోముఁ జందురు నీడ లో మొలచి యుండఁ,
బూజతామర దాల్చిన పోల్కిఁ బోలుచు
హరుని సంధ్యా జలాంజలి కరగుఁడీరు. ౧

(హాలుఁడు. ౧ శతకము. పద్యము ౧)

క. నవ్వులకమృతంబు ప్రాకృత
కవనము చదువంగ వినఁగఁ గానని వారల్
పువ్విల్తుశాస్త్ర మర్మము
వివరించెద రెట్లు సిగ్గువిడిచి [illegible]? ౨

(౧—౨)

క. మనయూరికొక్క సొమ్ముగఁ
గనుపండువు సేయుచున్న కమలవనము, కో
సిన నువ్వుఁజేనివలె, మం
చునఁ జెడిపోను దంట్లుమిగిలి చూచితి వత్తా! ౩

(కుమారిలుఁడు. ౧-౭)

ఆ. పండి తెల్లఁబాఱు వరితోఁటలను జూచి
యేల మొగము వంచి యేడ్చెదమ్మ?*
చూడు; జనుపచేను సొగసయ్యొ, హరిదళం
బలఁదుకొన్న యాటవెలఁది వోలె. ౪

(మహేంద్రుఁడు. ౧-౯)

ఆ. అడుగుఁదమ్ములందుఁ బడివేఁడు పతిపిఁప్పుఁ
జిన్ని కొమరుఁడెక్కి చెలఁగి యాడ,
అలుక యెంత తెగనిదయ్యును నిల్లాలి
మోమునందు నవ్వు మొలచె నపుడు. ౫

(మగ్గసామి) (సిరిరాయఁడు?) ౧-౧౧)

---

* రహస్య సంకేతస్థానముగా నుండినది యిఁకఁగొన్నాళ్ళలోనే కోసివేయుదురే యని యేడ్పు. ఇఁకముం దనేక పద్యముల కిదేభావము చూడవలయును.

తే. చక్కఁగాఁ జూడనేర్చు నాజాణ; నిజము;
తనకు సరివారి యెడఁగదా తగును వలపు;
ఇంక నది చావనిమ్ము! నిన్నేమియనను;
దానిచావైన మెచ్చుకోఁదగును జూవె! ౬

(దుర్గసామి. ౧-౧౨)

ఆ. వంటయింటి పనుల నంటిన మసిచేయి
సోఁకియుండఁ జంద్రు సుందరముగ
నింపు గొల్పుచున్న యిల్లాలి మోమును
భర్త నవ్వుచున్నవాఁడు చూచి. ౭

(హాలుఁడు. ౧-౧౩)

తే. పూని యూఁదెదు నెఱజాణ! పొయ్యిమీఁద
నలుక గొనఁబోకు; రక్తపాటల సుగంధ
మైన నీయూర్పుఁ జవులకు నాసగొనుచు
పొగలెగయుఁగాని మండదీ పొయ్యి నగ్గి. ౮

(భీమసామి. ౧-౧౪)

ఆ. చెలులు చెంతఁజేరి తొలుచూలి పైకల
"నేమి కోర్కె నీకు; నెఱుఁగఁ జెప్పు"
మనుచుఁ గ్రుచ్చి యడుగ, నందంద దయితుఁజూ
మగనికడకె పాఱె ముగుద చూడ్కి. ౯

(గయసింహుఁడు. ౧-౧౫)

కం. అమృత మయరూప! రజనీ
రమణీముఖతిలక! యంబర శిఖామణి! చం
ద్రమ! ప్రియుని మీఁదఁ బఱపిన
హిమకరపములె యిపుడు నాపయిం బఱపఁగదే!

(హాలుఁడు. ౧-౧౬)

తే. "అతఁడు పరదేశముననుండి యరుగుదెంచు;
నేను గోపింతు; నన్నారడించు నతఁడు."
అనుచు దయితుల యెడలఁ బేరాసలెల్ల
నెవరికో యొక్కరికి ఫలియించుఁ జెలియ! ౧౧

(సిరిధమ్మియుఁడు. ౧-౧౭)

తే. దొంగ నిద్దుర వ్వాఁడ! ముద్దుగొనినట్టి
చెక్కిళుల రేగు పులకల చెలువుఁ గంటి!
ఏల కనుమూసికొనెదు? చోటిమ్ము కొంత;
మసలియుండను లెమ్మిట్లు మరల నెప్పుడు. ౧౨

(చందసామి. ౧-౨౦)

ఆ. ముగియకున్న నేమి సొగసులు? పొమ్మెల్ల
వలచి వేచియున్న వానికడకు;
వలపు వేఁడి చల్లఁబడెనేని మఱి వాని
భావమందుఁ దగులలేవు బిడ్డ! ౧౩

(కాలిరాయఁడు. ౧-౨౧)

ఆ. చేరి సంతసమునఁ జెక్కిళ్ళు వికసింప
నాజ్ఞలిచ్చు రాత్రులందు నాకు;
పగలు వంచియున్న మొగమెత్త; దవెయిది
యనుచుఁ జెలిని సమ్ముటరిడి చూడ! ౧౬

(మయూరండుఁడు. ౧—౨౩)

ఆ. నెమ్మి రాత్రి సగము నిదురమబ్బునఁ జేతఁ
దడవఁ బ్రిక్క వట్టి పడుక తగులు
గాసి ననుభవించి కౌస; వట్లుండిన
నిట్టులలిగి యుందువెట్లు? చెప్పుమ. ౧౭

(అర్ధరాయఁడు. ౧—౨౮)

తే. వెఱచి నడచెదు భార్యకు, వేఁపచేదుఁ
గుడుచు పురువట్లు, పెదరెడ్డి కొడుకవయ్యె;
కఠిన! నిను జూడఁగల్గుటే కష్టమయ్యె;
ఐన నూరెల్ల నీకోసమలసి పడెదు! ౧౮

(హరియాలుడు-శాలికుఁడు? ౧—౩౦)

తే. కత్తి యమ్ముల పోటులఁ గాయగాచి
మొగుడు దిగుడైన మగని పేరెదను, శేల,
రెడ్డికోడలు చక్క నిద్రింప లేదు;
గాని యూరెల్ల హాయిగాఁ గన్నుమూయు. ౧౯

(అంగరాయఁడు. ౧—౩౧)

ఆ. ఇంత గొప్పగుణము నింకెవ్వరును నేర
రవని నీవుదక్క నందకాండ!
నేఁటివారికెల్ల మాటలో నొక్కటి,
మదిని వేఱయొకటి యొదవు చుండు.* ౧౮

(భోజయుఁడు. ౧-౩౨)

ఆ. పెడమొగంబు పెట్టి పడుకన్నై నేనుండ
వేఁడి యూర్పులిట్లు వెనుకనూర్చి,
మొదలు వగలఁబెట్టి యెదఁగాల్చినదిగాక,
యేల వీఁపుఁ గాల్చెదిప్పుడు పోర? ౧౯

(అనంగుఁడు. ౧-౩౩)

ఆ. మలిన చిత్తుఁడైన మఱఁదికి నిల్లాలు
గోడమీఁద వ్రాసికొన్న యట్టి
రాము వెంటఁ దిరుగు సౌమిత్రి చరితంబు
చిన్ననవ్వుదోఁపఁ జెప్పి చూపు. ౨౦

(హాలుఁడు. ౧-౩౫)

---

* ఇంకొకతె పేరుపెట్టి మఱచి తన్నుఁబిలువఁగా మగనిని గం
భీరముగ నొకతె యిట్లు చివాట్లు పెట్టినది.

ఆ. రమ్యమైన రూపు; రమణుఁడూరను లేఁడు;
పేదఱికము; పెద్ద వీథి నిల్లు;
పరువమైన వయసు; పొరుగింటి చెలి జార;
యైన నౌర? చెడదు చాన; చూడు. ౨౧

(మహీలుఁడు-మల్లోకుఁడు? ౧—౩౬)

తే. కొండసెలయేటి సుడికిఁ జిక్కుకొని కలఁగి
తిరుగుచును, గేసరంబులు విఱిగి పోవ,
కొంత మునుఁగుచుఁ దేలుచుఁ గొదమ తేఁటి
వెంట నంటఁ, గడిమి పూవు వెళ్లిఁబోయె. ౨౨

(అవటంకుఁడు. ౧—౩౭)

ఆ. ఇంటి పెద్దతనము నెచ్చుగా మన్నించు
పేదమగని పరువుపేరు నిలుప,
వైభవంబుతోడ వచ్చెడు తనదు చు
ట్టాలకైన సలుగు సతని గృహిణి. ౨౩

(చుల్లోగుఁడు. ౧—౩౮)

తే. పతి ప్రవాసంబుపో నెడఁబాటు నోర్వ
కడలు పొరుగింటి చెలియ నూరార్చు చుండి
ప్రియుఁడు వశుఁడయ్యెఁ బండుగ వేళయయ్యెఁ
దాను గై సేసికొని యాతరుణిఁ గంటె! ౨౪

(రవిరాయుఁడు. ౧—౩౯)

తే. నీవు వసియించు చోటని నెమ్మనంబు,
తనకు నివి నిన్ను జూపినవనుచుఁ గనులు,
నిన్ను నెడఁబాసికద యివి సన్నగిల్లె
ననుచు నంగమ్ములును, బ్రియమయ్యెఁజెలికి. ౨౫
(ముద్దఁడు. ౧—౪౦)

ఆ. చెలిమి మంచితనము వలపును గలచోటఁ
దగుల మెవరికైనఁ దగునుగాని,
మనసు లేనిచోట మనసు నిల్పుట నగుఁ
బాటు చూవె చూచువారికెల్ల. ౨౬
(హేలుఁడు. (నాథా?)౧—౪౧)

క. సిరియొ మరణంబో కలుగును
మఱవక పనిపూనిచేయు మగవానికి; సో
మరికిని గలదామరణము;
సిరి యొక్కటి వానికెప్పుడు చేకురదంతే. ౨౭
(వల్లహుఁడు. ౧—౪౨)

క. పొరుగూరికేగు దయితుల
విరహము సైఁపనగు నాశవెట్టుకొనుచు; న
మ్మరొ! యున్నయూరనే యీ
కరణి వలస * చావు మేలుగా యనిపించున్. ౨౮
(అమియఁడు. ౧—౪౩)

* వలస యనుపదము ప్రవాసము అనునర్థమున నిందు పలుమాఱు వాడితిని. కారణము అంతకంటె మంచిపదము తెనుఁగున నాకు స్ఫురింపమియే.

ఆ. రాతిమనసుతోడ నాతఁడు తేపూరు
వదలిపోవు ననెడు వార్తగలిగె;
వానికెపుడుఁ దెల్లవారకయే యుండ
రాత్రి తల్లి! పెరిగిరావె నేఁడు! ౨౯

(నిప్పులుఁడు-లంపుఁడు! ౧-౪౬)

తే. వీడుకొను వేళ జీవంబు వెడలకుండు
మర్మమేమని యడుగుచు మలయసాఁగె,
విరహమోర్చెడి సతుల మందిరము లూరు
వదలి పోవంగ వలసిన వాని గృహిణి. ౩౦

(సింహుఁడు. ౧-౪౩)

క. మావానికితరవనితల
సావాసము గలుగునట్లు సవరింపవె యో
దేవ! యెప్పుడు నొక వస్తువు
నే వలచిన మంచిచెడ్డలెఱుఁగరు పురుషుల్. ౩౧

(అనిరుద్ధుఁడు. ౧-౪౫)

తే. దూరముననుండి యెన్నఁడు దొరకనట్టి
వాని దోడ్తెచ్చితివి క్షేమవార్త కొఱకు;
ఎంత మేలొనరించితి? వింకఁ బ్రాణ
మేని గొనిపొమ్ము జ్వరమ! నిందింపనిన్ను. ౩౨

(సగ్గమ్ముఁడు. ౧-౫౦)

తే. భగ్గియున్నదో భగ్గదో దారిఁబోవు
వారి కండఁటికేల నాజ్వరముచింత?
బుగులుకొను వాసనలతోడి సొగసుకాఁడ!
నన్ను దాఁకకుమా తెవుల్గొన్నదాని! 33

(కాలుఁడు. ౧-౫౧)

తే. కన్నులారఁగఁ దప్పఁ గన్గొన్న పిదప
తెగినదానిని మరల సంధింతురేని,
కాఁచి యార్చిన యుదకంబుకరణి, మిగులఁ
జప్పనైపోవుఁ బ్రేమంపుఁ జవులు చెలియ! 34

(వమ్మహుఁడు. బ్రహ్మచారి? ౧-౫౩)

తే. ఊఱుమునకు నెక్కుడై వెన్క మొఱయు మగని
వింటి పెనుమ్రోఁత నొకమాఱు వినినయంత,
చెఱఁదగిలిపోవు జవరాలు వెఱపులుడిగి
తోడి పొలఁతుల కన్నీళ్ళుగూడఁ దుడిచె! 35

(కర్ణుఁడు. ౧-౫౪)

క. చెడ్డమనసుగలిగి యడ్డాడు మరఁది బా
ధలను దెగువగల్గు దయితుతోడఁ
జెప్పదింటి బ్రతుకు చెడునంచు మదిలోన
యడఁచి నవయుఁ గోడలార్యశీల! 36

(మండహివుఁడు? ముగ్ధదీపుఁడు. ౧-౫౯)

VEMANA ANDHRA BHASHA NILAYAM
శ్రీ వేమన
ఆంధ్ర భాషా నిలయము
[illegible] పల్లి, హైదరాబాదు
HYDERABAD DN.

క. తలఁపున దయితుని గని, య
న్నలయించుట లెంచి వివశయగుచు బయలుతోఁ
గలహించు ముగుదఁ గని నె
చ్చెలులేడ్చిరిగాని పరిహసింపరు కంటే! ౩౭

[మండపహావుఁడు? ముగ్ధదీపుఁడు ౧-౬౦]

క. వలనడుమను సాఁగిన పో
గులలోఁ మీఁగాళ్ళు దవులుకొన సాలెఁడిం
పలరెఁ, గనరాని దార
ములఁ గూర్చినయొంటి పోగడపువు లెఁగంటే

(పాలితుఁడు-కాలితుఁడు? ౧-౬౩)

ఆ. గోపురంబుమీఁదఁ గొంత తోఁచెను మేకు
చెంతఁ బావురములు చేరి యటఁబడఁ
జూడు! దేవళంబు శూలమెక్కించిన
బాధనోర్వ కేడ్చు పగిదిఁదోఁచు. ౩౯

(పరివర సేనుఁడు. ౧-౬౪)

ఆ. వాఁడు నిన్ను వలచి వరియింపఁజేసెటు,
కొత్తజున్నుపాలు గుడిచినట్లు
మొనుపదూడ వోలె, నేల నిద్రించెదు
పగటిపూట నొడలు పాలుమాలి? ౪౦

(మహారాయఁడు. ౧-౬౫)

ఆ. కన్నుమూయకుండఁ గడపెదు దీర్ఘహే
మంతరాత్రులెల్ల మగువ యిట్లు!
పెక్కుదినము లయ్యెఁ బ్రియుఁడూరలేక; నీ
పగటిపూట నిద్ర బాగుగాదు. ౪౧

(కంఠేసరుఁడు. ధీరుఁడు? ౧ - ౬.౬)

ఆ. "నడవలేని మగువ యడుగును దాఁటు నా
యడుగులందె యడుగు లిడినదంతె!"
యనెద వందకాఁడ! యట్లైన నీదు మే
నెల్ల నిట్లు పులకరింపనేల? ౪౨

(చుదురాయుఁడు. ధీరుఁడు? ౧ - ౬.౭)

ఆ॥ పాఁపకడెము మిగులఁ బైనికి నెగఁదోఁచి
పరమశివుఁడు కేలు పట్టినప్పుడె,
చెలులు పెండ్లివేళఁ దెలియఁగల్గిరి గౌరి
భాగ్యగరిమ యెంతపాటి దనుచు. ౪౩

(అణురాగుఁడు. ౧ - ౬.౯)

తే. వింధ్యగిరిమీఁద వేసవివేళఁ దగులు
కాఱుచిచ్చుల పొగలవికాని, కావు
వానకాలంపు నూతనాభ్రమ్ము; లూరు
డిల్లియుండుము మగఁడూరలేనిదాన! ౪౪

(వద్ధావహి? అనురాగుఁడు ౧ - ౭౦)

ఆ. వెలితి పుట్టు కెంత నిలుపుకోఁగలవో నా
కంత యిమ్ము ప్రేమ మదియ చాలు;
సొగసుకాఁడ! వలపు ముగిసినప్పటి వంత
లోర్చి యెల్ల వారు నుండలేరు! ౪౫

(ముగ్ధసీలుఁడు. ౧-౨౧)

తే. వలపు పలువురపైఁ గల్గువాని చెలిమి
కష్టపడి యైదుపూటలు గాంచినట్టి
వనిత యాఱవపూటకు వాయివిడువ
నేల? దండిగ నెట్లబ్బు మేలితిండి? ౪౬

(అలయుఁడు. ౧-౨౨)

ఆ. ఱెప్ప వాల్పకుండఁ బ్రియుఁడు నాయంగంబు
లందు దేని దేని నరయుచుండు
దాని దాని నెల్లఁ దవిలి మూయుచుఁగాని
యతఁడు చూడవలయుననియె వలతు! ౪౭

(వసంతకుఁడు. వసలకుఁడు? ౧-౨౩)

ఆ. మగని తప్పుపనుల మనసెంత నొగిలినఁ
గాని వాని మీఁది దానియలుక
సడలి కాఱిపోవఁ దొడఁగెను, బిడికిటఁ
బట్టుకొన్న యిసుక పగిదిఁ, జూడు? ౪౮

(మొత్తాహాలుఁడు. పవులిన్యుఁడు? ౧ ౨౪)

క. చిలుకలచాలదె కనుగొం
వంగా టె! లలితగ్రీతి దిగియెడిని నేలకు, ని
మ్మ్రల గగనలక్ష్మి మెడఁ బ
చ్చల కెంపులకంటె తప్పి జారెడు ననఁగన్. ౪౯

(౧—౨౫)

ఆ. బాధపెట్టలేదు పరదేశవాసంబు
గాని పేదఱికముగాని నాకు;
కోరినట్టికోర్కె కూడక చెలికాండ్రు
వచ్చినట్లె పోవ నొచ్చె మనసు. ౫౦

(భోమవిక్రముఁడు. ౧—౨౬)

ఆ. పల్లెలందు గడ్డిపఱపుల, వనమందు
కాఱుచిచ్చుసెగల, కాపు దొరకె;
పట్టణమునఁ జూడు! పాంథునిపైఁ జలి
కసిని దీర్చుకొనెడు కరణిఁ దోఁచు. ౫౧

(వినయాయితుఁడు. ౧—౩౩)

తే. పసపుసేళ్ళాడి దువ్వెన పండ్ల నడుమఁ
జిక్కుకొనియున్న నైలను జిన్నముల్లు
గ్రుచ్చి తీసెద; వెవ్వనికోర్కె పండఁ
జేయనున్నావు తెల్పవే చిన్నదాన? ౫౨

(మకరందుఁడు. ౧—౮౦)

తే. ఈవు దాక్షిణ్యమునకయి యిటకువచ్చి
యున్న నింతటి సుఖమగుచుండు మాకు;
ఇంక మనసార నెవ్వరినేఁగి చూతు
వట్టివారల సుఖమెంతో యందకాఁడ! ౫౩

(ఆదివరాహులుఁడు. ౧-౮౫)

తే. కొట్టినొచ్చిన యొకచేయి వట్టియతఁడు
వేగ నూర్పులగాలిచే విసరఁబోవ,
నేమి చేయుదు! నవ్వుచు నేనువానిఁ
గాఁగిలించితిఁ బెఱచేతఁ గంఠమందు. ౫౪

(పహాయీ. ౧-౮౬)

తే. అలిగి పెడమోముఁబెట్టి నీవరుగుచున్నఁ
గాని మానిని! నీవెంటఁ గదలివచ్చు
మగని ప్రక్కన యున్నది మనసటంచుఁ
బులకరించిన నీమేఁపె తెలుపుచుండె. ౫౫

(రేవా. ౧-౮౭)

తే. ఊరడింపుల దిగఁబాఱియున్నఁగాని
యలుక యింకను మిగులుటఁ దెలుపఁగల్గె
లేమ, పతిచెంత నెవ్వరు లేనిచోటఁ
గూడ మరియాదనడతలతోడ మెలఁగి. ౫౬

(గామవుజ్జఁడు. ౧-౮౮)

క. చేసియున్నయవియొ, చేయుచున్నవొ, యింకఁ
జేయునవియొ, నీదు చెట్టలందు
సరిగఁ జెప్పుమేవి మఱచి పొమ్మనెదవు?
సొగసుకాఁడ! సిగ్గుదెగిన వాఁడ! ౫౭

(రేవా. ౧-౯౦)

తే. తమ ప్రభుత్వంబు నెఱపక, దాసులవలె
సలిగినప్పుడెల్ల నౌదార్యఁ గలుగువారె
కీర్తి పాత్రులు సతులకు; లాఁతివారు
వట్టిభర్తలు-తరముగానట్టి వారు. ౫౮

(మాధవి. శాలకుఁడు? ౧-౯౧)

క. ఇసదిఱనింక సతని జూడఁగవలె
సత్తె! యొక్కనిముసమప్పుడుగన్నఁ
గనుల దప్పియైనఁ గడవదు, కలలోన
దాహమెత్తి నీరుదాఁగినట్లు. ౫౯

(వజ్జుఁడు. ౧-౯౩)

క. ఉన్నయన్నినాళ్ళు నొక సొమ్ముగానుండి
వజ్జుఁడు వదలిచనిన చోటు,
పెద్దమఱ్ఱిమ్రాను పెల్లగించిన వేళఁ
బక్షిటూరి పక్కబయలుఁ బోలు. ౬౦

(హారకుంతుఁడు. ౧-౯౪)

ఆ. మావిచివురు మేసె; మద్యంబు మూర్కొనె;
మలయమారుతంపుఁ జలువ దాఁకె;
ఇంతెయయ్యెఁ బసులె యెక్కువై ననువీడి
యేగె నత్త! యెవరికెవరు వలయు? ౬౧

(కొంతక్షురుఁడు. స్థిరసాహసుఁడు? ౧—౯౭)

ఆ. తనవి దీఱకుండఁ గనుఁగొనఁదగి యుండి,
మనసు మనసుగలిసి, మంచి తనము
నూని, సుఖము దుఃఖమొకటిగ మనువారి
పొందుగనుట పెద్దపున్నెమిలను. ౬౨

(వజ్జుఁడు ౧—౯౯)

ఆ. ఎవరికెవరు గూర్తు రిలను వారికి వారు
నోంచినను సుఖంబు నించఁగలరు;
దయితు గోటికాలు దగిలినఁగూడఁ బా
లిండ్లఁజెలికిఁబులక లెగయుఁగాదె! ౬౩

(సిరిసత్రియుఁడు. ౧—౧౦౦)

తే. కొమ్మకొనపయి గూఁటిలోఁ గూర్కుచున్న
తనదు పిల్లలఁ గాఁపాడుపనియె తలఁచి,
మునిఁగి పోవుదునను భీతి గొనక, కాకి,
వెడలాడిని గంటె! చెట్టుపై వెల్లివెంట. ౬౪

(మాణుఁడు. ౨—౨)

క. చూడలేక యేడ్చుచును * గట్టు కడపటి
యిప్పపూలఁ జెదిపె యేఱుచున్న
నదిగో చూడు! చచ్చినట్టి చుట్టము నెమ్ము
కలను వెదకునట్లు కాటినడుమ. ౬౫.

(సిరివలుఁడు. ౨-౮)

క. చిన్నవాఁగువడికిఁ జిక్కి కొట్టుకపోవు
పొడుగుకట్టెవోలె నడుము నడుమఁ
దగులుకొనెదు; మనస! తప్పక యెవ్వఁడో
కడకు నిన్నుఁబట్టి కాల్చివైచు. ౬౬.

(మహాయేవుఁడు. ౨-౫)

తే. మగఁడు గోదావరీ తీరమార్గమందు
మలయఁగాఁజూచి కాఁపుకోడలు మిటారి,
కాలువెట్టిన బాఱుదుర్గమపుఁ జోట
నేటిలోనికిఁ బో దిగియెడిని గంటె? ౬౭.

(అవియకణుఁడు? అలికుఁడు. ౨-౭)

---

* ఇప్పపూలను ఏఱు నెపమున నాచోటు సంకేతస్థానముగా నేర్పఱుచుకొని యుండెడిది. పూలకాలమైపోయినది. అందుకై యేడ్పుట.

ఆ. నేఁడుగూడ మఱవనేరను నాపాద
ములకు మాటలేక మ్రొక్కియుండ,
కాలిబొటనవ్రేల గట్టిగా వాని పె
న్నెఱులఁ జుట్టి యీడ్చు పరమ సుఖము. ౧౮

(భ్రమరుఁడు. ౨—౮)

క. కలఁగవు కమలంబులు; హం
సలుగదలవు; చూడవమ్మ చక్కఁగ నెవరో
తలకిందుగ నాకాశము
నిలిపిన వారత్తో! చెఱువు నీళులలోనన్. ౧౯

(మియంకుఁడు ౨-౧౦)

ఆ. వలసమాట యెవఁడు తెలిపెనో వాఱుఁగనే,
వానిమనసు పాడుగాను! నేఁడు
విన్నమొదలు వినము గొన్నట్లు కోడలి
యవయవంబులెల్ల నవయసాఁగె. ౨౦

(మియంకుఁడు. ౨-౧౧)

క. 'బాలుండింకను మా గో
పాలుం' డనుచును యశోద పల్కఁగవిని, విద
గ్ధాలోకమ్ములఁ గృష్ణుఁ
లాలించుచు సద్దులేక నవ్విరి వ్రేఁతల్! ౨౧

(విధివిగ్రహుఁడు. ౨-౧౨)

ఆ. తోడిగొల్ల పడఁతు లాడు నాట్యము మెచ్చి
నెపముతోడఁ జెంత నిలిచి, జాణ
యొక్క వ్రేఁత, వారి చెక్కుటద్దములందు
మొలచు కృష్ణునీడ ముద్దుగొనియె! ౨౨

(గువరుఁడు? ౨–౧౪)

తే. దరుల నిండఁగ నొండొంటఁ దవిలి, దిశల
నలమికొనియున్న మేఘమండలము మరల
విచ్చుకొని పోవఁగంటిరే! వింధ్యశిఖరి
గవుసెనను దీయుచుండెడు కరణిఁ దోఁచె. ౨౩

(కమలుఁడు. ౨–౧౫)

ఆ. చెంచుమగలు ముదముచేఁ జూచుచున్నారు
పిండ్లసూని శిఖరవీధి నిలిచి,
మత్తగజములట్లు క్రొత్తమేఘంబులు
ప్రాఁకుచున్న వింధ్య పర్వతమును. ౨౪

(హాలికుఁడు. ౨–౧౬)

ఆ. కాఱుచిచ్చుపొగలఁ గార్కొన్న వింధ్యంబు
పొలిచె ధవళమేఘ పూర్ణమగుచు,
కడలిఁ దరిచ్చువేళఁ గ్రిమ్మిన పాలతుం
పురులనిండు చక్రధరుఁడు వోలె. ౨౫

(హాలుఁడు. ౨–౧౭)

ఆ. చుట్టములు నశింపఁ జూచి యేడ్చుచు నున్నఁ
బరమ వీరుఁడనుచుఁ దరుణచోర
వరుని వలచిచూచెఁ జెఱఁగొన్న వాల్గంటి!
గుణము నెవరు మెచ్చుకొనని వారు? ౭౬

(హాలుఁడు. ౨-౧౮)

ఆ. చెంచు మగువయింటి చెంగటఁ జెక్కిన
మగనిపెద్దవింటఁ దెగిన చిఱుగు
పొట్టు మింటికెగిరి పోయెడు సుడిగాలి;
దాని భాగ్యగుణ పతాక యనఁగ! * ౭౭

(హాలుఁడు. ౨-౨౦)

తే. క్రొవ్వియేన్గులు రాయుచెక్కుల మదంబు
గ్రమ్మి మాసిన కానుగుఁ గొమ్మలప్పుడు
చూచి, పుట్టింటి నుండి వచ్చు నడితోవఁ
జెంచిత యెఱింగె 'మగఁడు గతించె' ననుచు ♦

(గంధరాయఁడు. ౨-౨౧)

---

* వలపు మక్కువయెక్కువై దౌర్బల్యముచే మగఁడిదివఱకుఁ దానుపయోగించుచుండిన పెద్దవింటిని మోయలేక చెక్కి సన్నబఱిచెను. అదే చెంచిత సౌభాగ్యము దెల్పును.

♦ మగఁడు బ్రతికియుండినచో నాచోటికి ఇంతనిర్భయముగా ఏనుగులు రావని యది యెఱుఁగును.

క. తొలుకాన్పువేళఁ గల నొ
ప్పులు పడఁగాలేక ముగుద, 'పొండు! మగనిమా
టలు చాలునింక నా'కని
పలుకుచు నవ్వించె నచటి వారలనెల్లన్. ౭౯

(అణురాయఁడు ౨—౨౩)

ఆ. అత్త! మనుజజాతులందు వంచనలేని
వలపు లెందులేవు తలఁచిచూడ;
ఉండెనేని పాసియుండు వారెవ్వరు?
పాసియున్న నెవరు బ్రదుకఁగలరు? ౮౦

(రాముఁడు. ౨-౨౪)

తే. దానిపై నీకువలపు; నీపైన నాకు;
నిన్ననదియొల్ల; దొల్లవు నన్ను నీవు!
చిన్నవాఁడవు నీకేమిచెప్పఁ! బ్రేమ
పలు వికారములనిడెడు పలుకు నిజము. ౮౧

(ఉజ్జయుఁడు. ౨-౨౬)

క. చెలికత్తెలు కడు జాణలు;
వలపులు తలమున్కలగును వానికి; నే ని
గ్గుల దాన; నింక నా పద
ముల లత్తుకవన్నెలేల పూసెదు? పోవే! ౮౨

(౨—౨౭)

క. సురభి సమీరాహత బం
భరనాదము నిండు నడవిఁ బాంథుల మనముల్
కరఁగఁగఁ బాడుచు నున్నది
చిరవిరహాప్తుఁ బాట గొల్లచిన్నది కంటే!   ౮౩

(సాలియుఁడు. ౨-౨౮)

క. వలదన్నను భర్త పదం
బులుగొని యిల్లాలు సంజపొద్దున నింకన్
వెలుఁగుండఁగానె కడిగెడుఁ,
దలఁపెఱిఁగి యతండు నవ్వఁ దానును నగుచున్.

(హాలుఁడు. ౨-౩౦)

ఆ. పిలువనిండు దాని పేరుపెట్టియె నన్ను;
చెప్పి ఫలములేదు చెలియలార!
అతని మీరలేమి యాడకుఁ; డెందైన
నొక్కమనసుతోడ నున్నఁ జాలు.   ౮౫

(కుసుమరాయఁడు. సోమరాజు? ౨—౩౧)

తే. కనుల రూపంబు, తాఁకుడు తనువునందు,
చెవుల వలపులమాటలు, చిత్తమందు
చిత్తమును నాఁటినట్లు నిల్చినవి; దైవ
మిందు మమ్మొడఁబాపినదేమి చెప్పుమ?   ౮౬

(బమ్హగతి. ౨—౩౨)

ఆ. కనులు మూసికొనుచుఁ గాంతుఁడు తనచెంతఁ
జేరినట్లు తలఁచి సెజ్జమీఁద,
కలికి, సడలినట్టి గాజుల కేలు సా
రించి తన్నె కౌఁగిలించు కొనియె! ౮౭

[బహ్మ గతి? ౨ -౩౩]

ఆ. లోభివాని చేతిలో సిరి యెంతగా
వెలయుచున్న నుంత ఫలములేదు;
తెరువు నడుచువేళఁ గఱకు వేసవి యెండ
మాఁడు వానికిఁ దననీడవోలె. ౮౮

(కుందపుత్త్రుఁడు. ఉజ్జయుఁడు? ౨—౩౬)

ఆ. అదిరె డెడమకన్ను! యందుకు ఫలముగా
నిప్పుడు ప్రియుఁడు వచ్చునేని యిటకు,
కోర్కెదీఱునట్లు కుడికన్నుమూసి నీ
తోన చాలసేపు వానిఁజూతు! ౮౯

(సత్త్రిహార్థి. ౨-౩౭)

ఆ. వేఱు వేఱు పువ్వులసారంబు చవిచూడఁ
దలఁచి గండుఁదేఁటి మలయుటెల్ల,
దాని తప్పటంచుఁ దలఁపకు , తేనెలు
లేని కుసుమములది గాని, చెలియ! ౯౦

(అణురాయుఁడు. ౨—౩౯)

ఆ. ఏడ్వఁగల్గుదాఁక నేడ్చెను; మేను కృ
శింపఁగల్గుదాఁకఁ జెడి కృశించె;
నుసురు గల్గుదాఁక నూర్చె నిట్టూర్పులా
బిడ్డ, నీదువలపు వెట్టఁబట్టి. ౯౦

(వేరసత్తి. ౨-౪౧)

క. సమసుఖ దుఃఖులగుచుఁ, గా
లము గడచిన కొలఁదిఁ బ్రేమ లావుగ మను నా
లు మగలలో నొక్కరు
సమసిన నదిబ్రదుకు, బ్రదుకు చావితరులకున్

(వంతరంకుఁడు? ౨-౪౨)

తే. ఎలచివురుతోడఁ బ్రస్థాన కలశమందు
మొదటి మామిడి పూవుగుత్తి ముడిచినాను;
అడలి యేడ్వకు కూఁతుర! అదియు నీదు
ప్రియుని పరదేశయాత్ర వారింపఁగలదు * ౯౨

(వంతరంకుఁడు. ౨ ౪౩)

* మామిడిపూవు చూచినతోడనే వసంతము వచ్చెనని ప్రియుఁ
డును మానుకొనునని భావము.

౬. సందుచూచి చెలియలందఱుఁ జేరి నా
మనసునందు బలిమిఁ జొనిపినట్టి
యలుక ప్రియునిజూచి నప్పుడ నిలువక
మాయమయ్యె, దొంగమగని కరణి. ౧౩

(వలాయిచ్చుఁడు. ౨—౪౪)

౭. మనసునందు వలపు మాయుటఁజేసి కాఁ
బట్టకుండ నొక్కపట్టునందు
నిలువకయ చలించు నీ యరచూడ్కులు
వెల్లగించుఁగదర యుల్లమెల్ల! ౧౪

(విజయగయి, ౨—౪౬)

౮. నిదురవడికిఁ జొక్కి కుదుట నిల్వక కన్నుఁ
గొనలందు నిడ్చికొనుచుఁ బాప
లలయు వాలుగంటి యరగంటి చూడ్కుల
యుదుటు మదనుఁడైన నోర్వఁగలఁడె? ౧౫

(హాలుఁడు. ౨-౪౮)

౯. విడువరాని వలపుముడి నెట్టులెట్టులో
ప్రాణమొకటి యుండఁబట్టి యుంటి;
పాడు మనస! యింకపయినైనఁ జాలింపు;
మెవరియందుఁ దగిలి నవయ వలదు! ౧౬

[అవజ్ఞాంగుఁడు. ౨-౪౯]

ఆ. అర్కమండలమున సకలంకమౌ చంద్ర
మండలంబు సొచ్చియుండు పగిది,
నెవని కౌస్తుభమునఁ దవులును లచ్చి నె
మ్మొగమ్ము, వానికీరు మ్రొక్కులిడుదు! ౯౭

[శికలంకుఁడు. ౨-౫౧]

ఆ. ఓర్వరాని పతివియోగంపు అంపము
చీల్చుచున్నదాని చిత్తమునకు,
కంటె! యురముమీఁదఁ గాటుక కన్నీరు
కాఱుచుండెఁ గొలఁతదారమట్లు! ౯౮

[సాహిల్లుఁడు. ౨-౫౩]

ఆ. తగినచోటు గాదు దాఁచుటకిది; యేల
సాహసంబుఁ జేయఁజనెదు? కొడుక!
ఇందు దాఁచినట్టి హృదయంబులేమి చే
సినను మఱలినిన్నుఁ జేరరావు! ౯౯

[సాహిల్లుఁడు. ౨-౫౪]

తే॥ వలపు విఱుగుడు లెఱుఁగవు; వచ్చి 'సన్న
గిల్లితదియేల?' యని యడిగెదవు నగుచు;
చపల చిత్తముగల ప్రియ జనులు నీకుఁ
జిక్కినప్పుడు బదులు వచింతునోయి! ౧౦౦

[౨-౫౭]

౧. తెలుగుపాటుగూడఁ జేసిని బెట్టక వేసి
కొలుకు నాఁడు నిన్నుఁ వలిమియుంట్రి
నట్టు, లిపి నో మాడు మాసౌఖ్యములు,! ప్రాణ
ములకె నందియుంబు ప్రశ్నైనిపుడు! ౧౦౧

(దేవుఁడు. ౨-౫౮)

౨. నిట్టకొన్న చెరఁగు బలిమి నీవ్చుకపోవు
చుపుదాన! మెల్లనడచి పొమ్మ్మ!
ప్రభాంబు మోయఁజాలని లేఁగాను
దులగనియు నింత నెఱవ వకట! ౧౦౨

(గుణాఢ్యుఁడు. ౨-౬౦)

౩. కొళ్ళు పదలించి చిన్నగ నీళ్ళద్రాఁగు
మన్నవాఁడదె తెరువరి కన్నులెత్తి;
అక్కె చలిపందిరిని గాచు నతివగూడ
కన్న ధారనింకను సన్నగించు! ౧౦౩

(భార్గయుఁడు. ౨-౬౧)

౪. భిక్షుకుఁడు నాభినీక్షించుచుండఁగా
నదియు వాని మోము నరయుచుండె;
అతనిచేతి చిప్ప నామచేతులఁ దట్టఁ
గాకులేటి తినుచుఁగాకు చేసె! ౧౦౪

(నసిరాయఁడు. ౨-౬౨)

తే. ఎవని వదలిన జీవంబు నవసి చనునొ
యతని నపరాధినయ్యు నోదార్పవలయు;
ఊరు గాలుచుఁ బొలివోవు చున్నఁగాని
యగ్నినొల్లని వారెవ్వ రతివ! చెప్పుము? ౧౦౫
(రో. హా. ౨-౬౭)

తే. పోఁగకన్నుల నెవ్వనిజూతు? మెవని
తోడ మొఱపెట్టుదుము సుఖదుఃఖములను?
ఎవరితో నవ్వులాడుదు? మెందుఁగన్నఁ
బామరులు నిండియున్న యీపాడుకొంప. ౧౦౬
(మోహనాయుఁడు. ౨-౬౪)

ఆ. పిత్రిచేసు దున్నవలసి మంచిదినాన
మడక పూజచేయఁ దొడఁగి సఘుడు,
కొర్కులాత్మ గుబులుకొన గడగడమని
వడఁక దొడఁగెఁ గాఁపు చెడిపె కేలు. ౧౦౭
(కపిలుఁడు. ౨-౬౫)

ఆ. నలువలఁకులఁ జేఁకటులు గ్రిమ్మ పెనుమత్రి
మాగ్రనియాకు లెవ్వరైనఁ గోసి
కొంపురనుచుఁ జెడిపెలందఱు వానిపై
నిండఁ జల్లినారు పిండిగలిపి. * ౧౦౮
(అహరాయుఁడు ౨-౬౬)

---

* కాకులు మొదలగు పక్షులు పెట్టవేసిన వనుకొని బోయుక వదలుదురని భావము.

ఆ. సొగసులీను దయిత మొగమును జూచుట
యది యమూల్య సౌఖ్యమట్టు లుండె;
పొలఁతి యుండుపల్లె పొలిమేరఁ జూచినఁ
జాలుఁ; గన్నుదోయి చల్లఁబడును. ౧౦౯

(౨ ౬౯)

ఆ. ప్రీతిపాత్రమైన పెండ్లాము నచ్చిన
యింటిపాడు సూచి యేడ్వలేక,
చనఁడు పొలమువిడిచి పనిలేక యున్నచో
పామరుండు కాఁపువాఁడు కంటె! ౧౧౦

(పుండరీయుఁడు. ౨ ౬౭)

తే. పూరికొట్టము పెద్దగాడ్పునకుఁ జెదరి
లోన దగువాన నీళుల నానకుండఁ,
గంటె! గోడపై వ్రాసిన గడువుదినముఁ *
జెఱఁగులక్షము పెట్టి ప్రోచెడిని గృహిణి. ౧౧౧

(జయసేనుఁడు. ౨—౭౦)

---

* మగఁడు పరదేశమునకు పోవునప్పు డిన్నవనాఁడు వచ్చెదన ని చెప్పిన దినము.

ఆ. ఇంటికొఱకు పెద్దయెనుఁబోతు నచ్చినఁ
దాని మోసికొనుచు దాని గంట
సరము, దిరిగి తిరిగి సంతలన్నియుఁ, దున
కమ్మువారి చేవళమ్ము జేర్చె. * ౧౧౨

(నచ్చ్సనాఁమి. ౨—౭౨)

తే. మత్తగజ కుంభములఁ జిక్కు ముత్తియముల
తొడవులను దాల్చు సవతుల నడుమఁ జూడు!
నెమలి యీఁకల సొమ్ములు నెత్తిఁ జిక్కఁ
బొగరుగాని పోవుచున్నదా బోయపడుచు! ◆

(పోటినుఁదు. ౨—౭౩)

క. వంకరచూపులఁ జూచుచు
వంకర పల్కులను బల్కి, వంకర నడతల్
వంకర నవ్వులు గలుగు శ
శాంకముఖులవలపు పుణ్యాసాధ్యము కొడుకా!

(నవ్వునాఁమి. ౨—౭౬)

---

* దానివంటి దింకొకటి కొనవలయునని చూచినను దొరకక వేసరెనని భావము.

◆ తన్ను పెండ్లాడుటకు ముందు ఏనుగులను జంపుచున్న వాఁడిపుడు నెమళ్ళను జంపి బ్రతుక వలసిన స్థితికి వచ్చెను.
చూ. ౭౬ వ పద్యపు టీక.

ఆ. ఇచ్చకొలఁది దిరుగుమింక; బైరాగి! గో
దావరీ తటమున దట్టమైన
పొదలఁజేరి యొక్క పొగ్రైన సింగ మా
కుక్కపోతునిప్పుడె కూల్చిచంపె * ౧౧౫

(౨ ౭౫)

తే. గాలిఁగదలిన చెవిమీఁది కలువనుండి
కంటరాలిన పుప్పొడిఁ గడకు నూఁదు
నప్పుడాశలు దీఱ ముద్దాడు భాగ్య
శాలివెవఁడుర నీవు నిర్జరులలోన? ౧౧౬

(పాలితుఁడు. ౨ - ౭౬)

ఆ. నేను మూఢఁగాను; నీవును బ్రియుఁడవు
గావు; మనకు నిందుఁ గార్యమేమి?
కాని, యదినశించుఁ; గలుగు నీకపకీర్తి;
దానఁ జేయవలసె ధర్మబోధ. ౧౧౭

(అసులద్ధ? ౨ - ౭౭)

---

* అక్కడ సింహమున్నది పోవలదని బెదరించు మాట.

ఆ. ఎంతసాముచేసె నీతిలకం బార!
నెలఁత మొగమునుండి నీదు మొగము,
నీదు మొగమునుండి నాదు పాదములుఁ జే
సేత మార్చుకొన్నరీతిఁ జేర! ౧౧౮

(హాలుఁడు. ౨-౭౯)

తే. చెవిని సొమ్ముగ నేరేటి చివురుఁ జెరివి
కాఁపుఁ గొమరుఁడు వీథిలోఁ గడచిపోవఁ
గంటె! నలుపెక్కెఁ గనులు సగంబుమూసి
కాంచు చామనచాయ వాల్గంటి మొగము *

(౨-౮౦)

ఆ. నీవుదప్ప నొరులు నేరరు చేఁదు మా
టలను మెత్తుపఱఁగఁ బలుక, దూతి!
దురద గోఁకునపుడు తొల్లె ల్లఁ జడకుండఁ
గార్యమెల్లఁ దీర్పఁగలవు సుమ్ము! ౧౨౦

(ఆహావసత్తి. ౨-౮౧)

---

* నేరేటిమానివద్ద సంకేతస్థానమేర్పఱుచుకొని యున్న వేళను సరిగ కారణాంతరములచేఁ దానుబోలేక నిలువఁగా, నది సూచించుచు కాఁపుకొడుకు నేరేటి చివురు ధరించి దాని కనులఁ బడెడునట్లు సంచరించెను. ఇట్లూరొనేయని దాని మొగము నల్లబడెను.

తే. నీమనదిలోన వేవురు నెలఁతలుంట
నిలువఁగాఁ జోటుచాలక వెలఁది యిప్పుడు
అనుదినము నొంపుపనిలేక యందకాఁడ!
సన్ననౌ మేనినింకను సన్నవఱుచు. ౧౨౧

(హాలుఁడు. ౨-౮౨)

క. నిముసం బైనను నా హృద
యము విడిచనదెల్ల వేళలందును బలు తా
పము వెట్టుచు, దాఁచిన పా
పమునఁగలుగు నళుకువోలె, భామిని యకటా!

(హాలుఁడు. ౨-౮౩)

ఆ. ఊరకేల నన్ను నోదార్చెదవు? కౌఁగి
లించికొనుము, కినుక లేదునాకు;
వెఱ్ఱివాఁడ! నీకు వెతఁబెట్టునేని యా
మానమైన నాకుఁబూననేల? ౧౨౩

(మియంగుఁడు. ౨-౮౪)

క. అలిగిన సజ్జనులగు వా
రల మనసులుఁబోలె, నీశరత్కాలమునన్
వెలుపల వేఁడిగలిగి లో
పలఁ జలువలనొప్పఁ గంటివా పెనుఁగొలఁకుల్!

(విగ్రహరాయఁడు. ౨-౮౬)

తే. "వాఁడు వచ్చిన నేమి మాటాడవలెనొ?
యేమి సేయంగ వలయునో? యెట్టులగునొ?"
యనుచుఁ దొలువొల్క సాహసమునకుఁ గడఁగు
నతివ హృదయంబు గడగడమని వడంకె. ౧౨౫

(౨-౮౭)

ఆ. పాదపతనవేళఁ బాంజేల కొంగ్లలోఁ
జిక్కుకొన్న ప్రియుని చికురములను
వెలఁది మెల్లమెల్ల విడిపించుటయు 'యల్క-
కరఁగి పోయె' ననుచు నెఱుకపఱిచె. ౧౨౬

(అనంగుఁడు. ౨-౮౮)

క. తడఁబడు పల్కులు, కంపిం
చెడు మోవియు, నెఱ్ఱవాఱు చెక్కులు నై
పడఁతి, 'ననుఁదాకవలద'ని
యుడుగని రోసమునఁ దొలఁగుచుండుట దలతున్. ౧౨౭

(౨-౯౨)

ఆ. వానిమీఁదఁబడియె వనిత గోదావరి
జాఱు రేవు దిగెడు సాకు పెట్టి;
కనికరమునఁదప్ప కానరాదని వాఁడు
గట్టిగాఁగ దానిఁ గౌఁగిలించె. ౧౨౮

(౨-౯౩)

ఆ. ఈవుచేతులార నిచ్చినదని ప్రేంచి
పూలసరము తావివోయియున్న
నింతి దాల్చుచున్న దింకను, వ్రతపూజ
ముగియ నూరి వేల్పు బొమ్మవోలె. ౧౨౯

(౨-౯౪)

ఆ. ఎరవు తెచ్చుకొన్న తెఱఁగున వసముగా
కుండఁజెడిన యిట్టి యొడలుగలిగి,
అమ్మ! తప్పులెన్ని యతఁడు చేసిన నెట్టు
లలుగనేర్తు నవ్వులాటకైన! ౧౩౦

[పావచ్ఛిలుఁడు. ౨-౯౫]

ఆ. ఊరినిండ వయసువారు; ప్రాయము; ముదు
సలి మగండు; నవవసంతవేళ;
ప్రాఁతవడినకల్లు చేతనున్నది! యింకఁ
జెడక చావఁగలమె? చెప్పవమ్మ! ౧౩౧

(హాలుఁడు. ౨-౯౭)

క. నీమాటలన్నియును నే
వేమఱుఁ జెప్పినను సరిగ వినలేదనుచున్
గామిని నాచేఁ జెప్పిన
దేమఱి చెప్పించుచుండు నెన్నియొ మాఱుల్

(సురభివేసుఁడు. ౨-౯౮)

ఆ. కలికి మంచితనముఁ జెలిమియు నుప్పొంగి
యెల్లరెఱుఁగ నిన్ను నెట్లు సూచె,
నట్లె యొరులఁగూడ నది చూచుచుండును
వినుము, గుట్టుదాఁచిపెట్టుకొఱకు. ౧౩౩

(మణిరాయఁడు. ౨—౯౯)

ఆ. 'ముద్దుఁగోడుకు మొదట మొలచిన పలుదోయి
గొఱికి కొఱికి కాటువఱిచె నిదిగో!
రేఁగుపండుఁ గంటిరే!' యని పెండ్లాము
నగుచుఁ దెచ్చిపెట్టె మగనిచేత. ౧౩౪

(హారితపుఁడు. ౨—౧౦౦)

తే. ఒకరు సెప్పెడుమాట లట్లుండనిమ్ము;
నీదు హృదయంబె యిచ్చోట నీకు సాక్షి;
అలిగి చీవాట్లు పెట్టుటకైనఁ దగిన
యంత నెయ్యంబులేదు నాయందు నీకు! ౧౩౫

(వాహవుఁడు. ౩—౧)

ఆ. ఇచ్చకొలఁదిఁ బరువులెత్తెదు; దుర్లభుఁ
డైనవాని కొఱకు నాసగొనెదు;
ఆకసంపుఁ ద్రోవలందుఁ దారాడుచుఁ
బాడుమనస! విఱిగి పడెద వెపుడో! ౧౩౬

(పవరసేనుఁడు ౩—౨)

ఆ. అర్ధమందు నీడ యంటునట్లెవ్వని
యాత్మనారుల వగపు లంటుకొనవొ,
యట్టివానితోడ నెట్టు సెప్పుదు నత్త?
మనసు వ్రక్కలయిన మానెఁగాని!   ౧౩౭

(రాయవగ్గఁడు. 3-౪)

ఆ. పథికగృహిణి వంగి వైచునప్పుడు జాఱి
పడిన చేతికడెము నడుమ నిలిచి
యున్న యన్నపిండమురులు పన్నినదంచుఁ
గాకి యదిగొ చూడు! తాఁక వెఱచు.   ౧౩౮

(భోజయుఁడు. 3-౫)

క. గడువు సమీపించినఁ జని
చెడునోయని వెఱచి మిగులఁ జెలికత్తియ లి
ప్పుడు గోడమీఁది గీఁతలు *
తుడిచెద రొకరెండుమూఁడు దొంగటికమునన్.

(ఘూర్ణభోజయుఁడు. 3-౬)

---

* ప్రియుఁడూరు విడిచి యిన్నిదినములైనవని గుర్తుకొఱకు గోడమీఁద వ్రాసికొన్న గీఁతలు.

ఆ. నీదు మోముతోడ నిండుపున్నమనాఁటి
చందురుండు పోలఁ జాలఁడనుచు,
వేఱు తెఱఁగు గూర్పఁగోరి పోలె, విధాత
వాని ద్రుంచుచున్నవాఁడు; చెలియ! ౧౪౦

(రాహువృత్తి. ౩—౮)

తే. తళుకు వెడవెడ చూపులఁ బొలుచుచుండు
కలికి నెమ్మోము మఱునాఁడు గాంచినపుడు
గలుగునంతటి సౌఖ్యంబు గాదు మదికిఁ
దలఁపఁ దొలునాఁటి వలపులచెలిమిఁగూడ.

(భానువృత్తి. ౩—౯)

క. ఎదురుపడి, ముందునకుఁ జని,
పదపడి వెనుదిరిగి, ప్రియుఁడు పఱపిన మోహో
న్మదదృష్టులె మాపాలికి
మదనశరము; లెవ్వరెట్లు మదిని దలఁచినన్. *

(వాహవరాయఁడు. ౩—౧౦)

* 'మన్మథ బాణములనఁగా నెట్టివి?' అని యెవతెయో ముగుద ప్రశ్నింపఁగా నొక ప్రౌఢ యిచ్చిన ప్రత్యుత్తరము యిది. చూ. వ్యా.

ఆ. చందురుండు మోముసాటియౌ; నందలి
మోవితీయ మమృతమునకు సాటి;
కురులువట్టి తమిని గొసరికైకొనియెడు
సకియముద్దు కేమిసాటి? చెప్పుమ. ౧౮౩

(వాహవరాయఁడు. ౩-౧౩)

ఆ. కోరినట్టికోర్కి కూడివచ్చినవేళ
గుణము దోషమెంచుకొనుచు నందు
ఊఱక తడవు చూచుచుండెడు మనుజుండు
కడకుఁ జెఱుచుకొనును గార్యమెల్ల. ౧౮౪

(మాణయిందుఁడు. ౩-౧౪)

క. తీపుసుమీ నీకన్నను
నాప్రాణమె నాకు; నిను వినా నిలువంగా
నోపదది; కాన బాలక!
కోపము వలదంచు వేఁడికొనియెద నిన్నున్!

(హాలుఁడు. ౩-౧౫)

ఆ. ఎట్టిచోటఁగాని యెట్టివేళను గాని
కీడు గలిగినపుడు, గోడమీఁది
బొమ్మవోలె, పెడమొగమ్ము పెట్టని వాని
చెలిమి చేయవలయుఁ జేసికొన్న. ౧౮౬

(పాలితుఁడు. ౩-౧౬)

ఆ. నాతి మొసటిత్రోవ నదిచెంతఁ బొదరింట
నడత చెడుటఁజూచి, కడుఁగలంగి
పోలెఁ, బులుగు లెగిరి పోవుచో నవిగో! హా!
హా! యటంచు రెక్క లార్చి యఱచు! ౧౪౭

(అద్ధరాయఁడు 3—౧౮)

ఆ. చిన్నవాఁడ! నిజము చెప్పెద వినుము; వ
సంతమాసమున కసాధ్యమేది?
మూరుకొనియు నెఱ్ఱగోరంట లింతైన
దారి తప్పలేదు దాని నడత! ౧౪౮

(దేవరాయఁడు 3-౧౯)

ఆ. నకియు యింటితడిక సందులలో నెల్ల
బెళుకుఁగనులు వరుసఁబెట్టి కనుచు,
నీవు త్రోవఁబట్టి పోవఁ, బంజరమందు
పక్షివోలెఁ, గానవచ్చె నపుడు. ౧౪౯

(అరికేసరి. 3—౨౦)

ఆ. ఇంటి తడికమీఁద నెద మోపి, వివశమౌ
తనువు బొటనవేళ్లకొనల నిలిపి,
వనిత యెంతచూచినను నీవు గాన రా
వేని యేమిచేయు నింకఁ జెపుమ? ౧౫౦

(బంహారి. 3—౨౧)

ఆ. దయితుఁ దలఁచి వెల్లియయి పొంగి పొరలెడు
బాష్పధార జాఱిపడునొ యనుచు
నెఱచి గొంతు మలఁచి తెరువరి యిల్లాలు
దివ్వె దెచ్చియిచ్చు తెఱఁగు గంటె! ౧౫౧

(బంహాయారి. 3–౨౨)

క. తులువలు వలవదు; సాదులు
వలవదు; మాకెప్పుడు నడిమివారలె మే; లా
తులువలను జూచినను, సా
దులఁ జూడకయున్న, నొక్క దుఃఖమొకలుగున్

(హాలుఁడు. 3–౨౮)

తే. కలికి! సౌజంబుగా నిండుఁగనుల వానిఁ
జూచెదవుగాని క్రీఁగంటఁ జూడకమ్మ!
అతనిఁ జక్కఁగఁ జూచిన యట్టులగును;
నీవునొక ముగ్ధవనుచు మన్నింత్రు జనులు. ౧౫౩

(మయరందుఁడు. 3–౨౫)

తే. అలుకతోఁ బగలంతయుఁ బలుక కింటి
పనుల ముగియించి నాతప్పావలని శోక
మెంతయున్నను నాకాళ్ళ చెంత రేయి
చెలియ శయనించు తెఱఁగును దలఁతునిపుడు.

(విచ్ఛముఁడు 3–౨౬)

ఆ. సొగసుకాఁడ! నీదుమగువ సుశీలయై
మేము చెడిపెలగుటకేమి హేతు
వనెదవో! వచింతునా మఱి? నీవంటి
పరువమైన మగఁడు దొరకఁడెందు. ౧౫౫

(అణులచ్ఛీ. 3-౨౮)

ఆ. ఆతఁడూరు గాలునపుడు నాచేఁజేత
మగువ! నీటికడవ మార్చుకొనఁగ,
ఇంటిలోని యాస్తియెల్లఁ గాలినఁగాని
మదికి సంతసంబె యొదవెఁ గదవె! ౧౫౬

(భేచ్ఛలుఁడు. 3-౨౯)

తే. ఆకులును గొమ్మలును లేక యడవి నడుమఁ
బొట్టిమోఁడుగ నెందైనఁ బుట్టవచ్చుఁ;
గాని, నరలోకమునఁ జేతఁగానులేక,
రసికుఁడై, దాతయై, పుట్టరాదు చూవె! ౧౫౭

(అసమసాహసుఁడు. 3-౩౦)

క. చనిరా చెలికత్తియ; లా
యనువగు పొదరింట్లు ప్రోడులై మిగిలెను; మా
కును గడచె వయసు; వేఱులు
తునిఁగి తెగియెఁ బ్రేమ; దానితోనే మింకన్?

(నిరుపముఁడు. 3-౩౨)

క. ఎడఁబాటున విషమై యే
ర్పడు; చెంగటనున్న నమృతరసమై సుఖముల్
కడుఁగూర్చు; బ్రహ్మ రెండుఁ
దొడఁగి సరిఁగఁగలిపి చేసెనో యీచెలియన్?

(హాలుఁడు. ౩-౩౫)

ఆ. ఒకరినొకరు చూడకుండిన వేళూఱి
నిలిచియుండు గట్టివలపులైన,
కొడుక! కాలమేగుకొలఁది, దోసిటిలోని
నీరువోలె, మెల్ల జాఱిపోవు. ౧౬౦

(మహురసుఁడు. ౩-౩౬)

ఆ. 'అమ్మ తేలుగుట్టె'నని చేతులను వీచు
చిన్నదానిఁబట్టి చెలులు జాణ
లదిగో! మగనికనుల యెదుటనే కొంచుఁ బో
యెదరు జారవైద్య నిల్లు సేర! ౧౬౧

(మల్లసేనుఁడు. ౩-౩౭)

ఆ. దొరకకుండ నేఁడు దొరకిన చెంగావి
చీరగట్టి కాఁపువారి కోడ
లదిగో! చిన్నదయ్యు నడఁగక తిరిగెడు
విరివియైన యూరి వీధులందు! ౧౬౨

(మవుహళుఁడు. ౩-౪౧)

క. దొరకు స్వతంత్ర్యము, ప్రియ సుం
దరి కలుక, సమర్థపురుషునకు శాంతగుణం,
బెఱిఁగిన వానికిఁ బలుకుట,
యెఱుఁగని మొఱకునకు మానమే, శోభించున్

(సుందరుఁడు. 3—౪౩)

తే. వడఁకి చెమరించు వ్రేళ్ళకు వసముగాక
నిలిచినడవక జాఱు నీకలము తోడ
స్వస్తి శబ్దమె ముగియింపఁ జాలనైతి!
కమ్మనింకేమి వ్రాయంగఁగలను! చెలియ! ౧౬౪

(అంధుఁడు. 3—౪౪)

ఆ. ఐనదియును నష్టమై పోవు నరులకు
దైవకరుణ కొంత తప్పెనేని;
ఏమిపనికిఁ దొడఁగిరేనియు మూలమే
కూడి కుదుర దిసుకగోడ వోలె. ౧౬౫

(అంధుఁడు. 3—౪౫)

ఆ. అత్త! నేను దానమాడుచునుండ నా
నీటుకాఁడు వచ్చి యేటిదిగువ,
పసపుచేదు నీరు పట్టి త్రావుచును నా
యుల్లమెల్లఁ గ్రోలె నొక్కమాఱు. ౧౬౬

(వోలపవుఁడు? 3—౪౬)

ఆ. చనిన యౌవనంబు వెనుకకు రాదు; జీ
వంబు చూడ శాశ్వతంబె కాదు;
ఒక్కనాఁడువోలె నొక్కనాఁడుండదు;
జనులకింత కటికతనము లేల? ౧౬౭

(హాలుఁడు. 3- ౪౭)

ఆ. పుడమిఁ బెద్దవారు గడియించు నాస్తికిఁ
బాత్రులెవ్వ రట్టివారె కాక?
వేఁపమ్రానిఁ బండ్లు వెలసినఁ గాకులే
వచ్చి వానిఁదినఁగ వలయుఁ గాదె? ౧౬౮

(పాలితుఁడు. 3- ౪౮)

ఆ. ఇలను సుజనులొరుల కలుగనే యలుగరు;
అలిగిరేని చెడుగు దలఁప రాత్మ;
తలఁచిరేని వెలికిఁ బలుకఁబో; రొక వేళఁ
బలికిరేని సిగ్గుపడుదు రెపుడు. ౧౬౯

(అర్జునుఁడు. 3- ౫౦)

తే. వలసినప్పుడు చేతిలోఁగలదె ధనము;
వ్యసనములఁ జెంత విడువనివాఁడె సఖుఁడు;
అమలగుణములు లోఁగొన్నయదియ రూపు;
వినిశితధర్మంబు వీడనియదియె తెలివి. ౧౭౦

(హాలుఁడు. 3- ౫౧)

క. కనుపాపల నరమూయుచుఁ
గొనగన్నులఁ జూచుచుండు కోడలి తెఱఁగుఁ
గని, యజమానుఁడు వలద
న్నను, తెరువరి మందిరాంగణముననె విడిసెన్.

(సుందయుఁడు. 3–౯౪)

క. పెనుగొండను బోలిన మను
జునినైనను రెండుపనులు చుల్కఁపఱుచుఁ; జే
యనిపని చెప్పుకొనుట, చే
సిన కార్యము నొరులతోడఁ జెప్పుకొనుటయున్.

(గోవిందసామి. 3–౯౯)

ఆ. తడిక సందులందు వెడలు నాకులతోడఁ
దరుణతతికి నాముదంపుఁ జెట్లు,
'ఇచటఁగాపుకోడ లింతింతలేసి పా
లిం డ్లదున్న'దని వచించుఁ బోలె. ౧౭౩

(ఉద్ధవుఁడు. 3–౯౭)

ఆ. ఎండు మఱ్ఱిమాని యండకుఁజేరి చ
ప్పట్లు చఱచి నగిరి పాంథులప్పుడు,
తమ్ముఁజూచి బెదరి దానియాకుల పంక్తి
పగిదినున్న చిలుక లెగిరిపోవ. ౧౭౪

(అనులచ్ఛి. 3–౬౩)

క. తెలివియు గుణములుఁగల ని
ర్మల చరితులతోడి పగయు మంచిద; జన నిం
దలపాలగు నల్పులతోఁ
జెలిమి పొసంగినను మాకు సిగ్గుపొడమెడుఁగా.

(సవరసత్తి? ౩-౬౭)

ఆ. తరుణి! నీమొగంబు దాకెడు సూర్యుని
జెఱఁగుపెట్టి యడ్డుసేయవలదు;
తామరయును నీదు మోమును దాఁకి యిం
దేది సుఖమొ వాని నెఱుఁగ నిమ్ము! ౧౨౬

(ణీలుఁడు. ౩-౬౯)

ఆ. ఏమి చెప్పనేర్తు నింతి చెల్వును? చూపు
దాని మేన నెందుఁదగులుకొన్న
వెడలిరాదు మరల, నడవఁజాలని పేద
గోవు బురదఁ జిక్కుకొన్నయట్లు! ౧౨౭

(పవ్వయ కుమారుఁడు. ౩-౭౧)

ఆ. నీటిమీఁదివ్రాఁత నిజము దుర్జనమైత్రి,
చేయుచుండఁగనె నశించుచుండు,
అదియె సజ్జనాళియందుఁ జల్పితిమేని
ఱాఁతగీచినట్టి గీఁత గాదె? ౧౨౮

(సరలుఁడు. ౩-౭౫)

ఆ. మరల నింతలోన తఱలిపోవంగ నీకు
నెటులు పుట్టె మనసు? కటికవాఁడ!
తెరలు తెరలుగాఁగఁ దిరిగినవిదె చూడు
కురులు, నేఁడు గూడఁ గుదురుకొనవు! ౧౭౯

(నలుఁడు. ౩-౭౩)

ఆ. మేము వేఁడుకొనిన మీఁద నల్కయొకింత
చల్లఁబడియెఁ గాని, చాల నీవు
నీదు తప్పులను గణించుచు నిడుగేల
వ్రేళ్ళు చాలకుండ వెలఁది యోఁడ్చె. ౧౮౦

(విష్ణుఁడు. ౩-౭౭)

ఆ. పండుమాట యుండనిందఱి దైవంబు
చేఁత; దానికేమి చేయఁగలము?
ఇంత చెప్పనేస్తు; మొండునత్తోకంపుఁ
జవురువంటి చివురు భువిని లేదు. ౧౮౧

(శివయోవుఁడు. ౩-౭౯)

క. అనవరత బాష్పధారలు
కనుఁగడవలఁ బొంగుచుండఁగా నదిగో మా
నిని, చెక్కులఁదోఁచిన చం
దురుని మచ్చను గడుగుటకుఁ దోఁచెడుఁ గంటే!

(వినమురాయుఁడు. ౩-౮౦)

ఆ. వేఱుపూలసరులు వేయింటిలో విర
జాజియున్న దాని సౌరభంబు
పోదు సుమ్ము; పాడుపూవిది; దీని న
త్తావి గుబులుకొను విధంబె వేఱు! ౧౮౩

(విజయపాలుఁడు. ౩-౮౧)

ఆ. మానవంతుఁడైన వాని మనం బంత్య
దశలఁగూడ నున్నతంబె యగును;
మునిఁగి పోవువేళలను సూర్యకిరణముల్
మీఁది ప్రక్కఁగాదె మెఱయుచుండు! ౧౮౪

(మావురాయఁడు. ౩-౮౪)

ఆ. తెలిసి చని తమంతఁదిని త్రాఁగవలసిన
వడవిగడ్డి మఱియు నడవినీరు;
అట్టులయ్యు వలపు లామరణాంతము
లేళ్ళ కిట్టులకుఁ జలింప వవుర! ౧౮౫

(అవణాయరుఁడు. ౩-౮౭)

ఆ. చదురు నడతలేక సత్యంబు నెఱిఁగిన
వారి లోఁగొనంగ వసముగాదు;
కడుగునీరు ముందుగడఁ బెట్టి పాలంచుఁ
బ్రాఁతపిల్లి బెలుపఱుపఁగలమె? ౧౮౬

(భోజయుఁడు. ౩-౮౬)

ఆ. వాఁప్పుచుండు గ్రీష్మ మధ్యాహ్నమునఁ గూడ
నియమబద్ధులైన కాముకులకు,
బిగువుఁ గౌఁగిలింత లగునట్లు, గంధంపుఁ
గలపములును జలువ గావు సుమా! ౧౮౭

(సాహిత్యఁసు. ౩-౮౮)

ఆ. ఇంటి సత్తునెఱిఁగి యుండుఁ బేదలకోసు
లభించి పెట్టుకొనుట నాస్తులోన
బైలుపఱుపకుండ బైకలకొట్టె, జం
ఘువులు చేసినట్లు దొంగఁజోల. ౧౮౮

(కేస్పుహాఁను. ౩-౯౦)

తే. బాలుచుండెడి కొన్ని మాసములను
రెండుచేతులలో సవరించికొనుచు,
ముంగలిని బూచి నెఱచి చూపులఁగ గొనుట
నంటి వడుసత్త్వముననై యుణ్ణాలెఁ గంజు!

(సూత్రాయాఁను. ౨-౯౧)

క. బట్టయమాత వడిగింపుము;
గట్టిగ నోర్పుము; దిమ్మనిను నవ్వుము; న
ట్టిట్టో వతికుము; నవ్వా
పట్టనవిన దీనిమాట భావించుగ! ౧౯౦

(సమస్త్యగుణసుఁను. ౩-౯౬)

తే. చెవులకమ్మల నీలాల జిగులు దగిలి
దయిత నునుఁజెక్కుళులఁ దోఁచు ధవళచంద్రి
కరములఁ బ్రియుండు కాటుక బెరసినట్టి
బాష్పములటంచు వ్రేళ్ళతోఁ బాయఁదుడిచె!

[కలసగంధుఁడు. ౪—౨]

ఆ. చక్కఁదనము గలుగు చానలు జగములో
నెందఱున్న నేమి? యింత వినుము;
ఒడలి చెలువునందు నెడమ సగంబుతోఁ
గుడిసగంబె సాటిగూడుఁ జెలికి. ౧౯-౨

[సిరిరాయఁడు. ౪—౩]

తే. నిలుపఁగారాని వలపు బందెమునఁ దగిలి
యతఁడు వాయించినట్లెల్ల నాఁడుచుందు;
మాఱిన సాజంపుఁబ్రోఁడైనఁగాని, తీవ
చొక్కిపెనఁగదె యద్దానిచుట్టుఁ జెలియ! ౧౯-౩

[ససిప్పహో. ౪-౪]

క. దొరకుట కష్టము దయితుఁడు;
దొరకియు వసమగుట మఱియుదుర్లభ; మింకన్
దొరకినను దొరకనట్లే
తరుణీ! మన యిచ్ఛకొలఁదిఁ దా రాఁడేనిన్.

(౪—౫)

క. అనునయ సుఖములవలచి, చే
యనిపనియును జేసినట్టులాడి, యకట! కా
మిని, సరళ హృదయుఁడైనను
తనదయితుని దానె తప్పుదారికి నీడ్చెన్. ౧౯౫

(సీహుఁడు. ౪-౬.)

ఆ. కడచె నిన్నినాళ్ళుఁ గాలుసేతుల వ్రేళ్ళ
నొక్కటొక్కటి గాఁగ లెక్కపెట్టి;
'ఇంకమీఁద దినము లేమిట లెక్కింతు?'
ననుచు నేడ్చుచున్నదకట! ముగుద. ౧౯౬.

(పాలితుఁడు. ౪-౭)

ఆ. చిలుకముక్కువన్నెచే నొప్పు మోదుగు
పూలపఱుపు పోలిచె నేలనెల్ల,
బుద్ధదేవు చరణములు మ్రొక్కఁ బుడమి ప్ర
వాలియుండు భిక్షుజాలమట్లు. ౧౯౭

(సూరణుఁడు. ౪-౮)

ఆ. పడఁతి! నీదుమేన బటువులౌ సంగంబు
లెల్ల నిట్లు సన్నగిల్లె; సన్న
మైన వెల్లఁబోచలై తోఁచె; నింక నీ
పాడుకోపమిట్లు పట్టనేల? ౧౯౮

(కులపుత్త్రుఁడు. ౪-౯)

ఆ. తమకు వాడుకైనదాని మెత్తురు గాని
గుణము సూచి మెచ్చుకొనరు జనులు;
ముత్తియములు వదలి మోజుతో గురివింద
తెచ్చుకొనరె చెంచువార లడవి? ౧౯౯

(సమరణాసుఁడు. ౪-౧౦)

క. వడఁకుచును గందవొడి తన
పిడికిటఁ గొని ప్రియునిమీఁద వెదఁజల్లగఁ బో
వుడు ముగుదకుఁ జెమ్మట న
ప్పుడె కలపంబయ్యె హస్తమున నదియెల్లన్.

(కాంతఘరుఁడు? ౪-౧౨)

తే. మగువ! పెరటింటి యూడుగుమ్రాని యాకు
పిప్పునకు నంటుకొనియె; దులిపికొనవమ్మ!
బాణలగు త్రోడికోడండ్రు నైచియుండ
పిఱికి, నీవేమి పాపము నెఱుఁగకున్న. ౨౦౧

(పంకి. ౪-౧౩)

తే. కెందుపేతులఁ గన్నులు కెంపు వానిఁ
గాంచినప్పుడు మూసికోఁగలవు గాని;
చెలియ! మేనెల్ల గడిమి పూచిన విధాన
నప్పుతిక్కైను పులకలఁ గప్పవెట్లు? ౨౦౨

(నస్సిహాఁడు. ౪-౧౪)

తే. పూరిక ప్రోదుగాలికిఁ బోవ నింక
నేల గతిలేక యేడ్చుచుఁ గూలఁబడిన
వలసపోయిన యాతని చెలిని, మామ!
మెఱపులవె చూపెడినిబోలె మేఘములకు.

(రాయమహీ. ౪—౧౫)

ఆ. పదిదారకె నది భుజింపుము; లవణంబు
పల్లెటూర నెట్లునచ్చు మాకు;
చెలువు కాఁడ; వినుము; స్నేహంబు లేదేని
లవణమెంతయున్న లాభమేమి? * [illegible]

(తిలోయాగుఁడు. ౪ - ౧౬)

తే. సుఖము నడుగుచు నాయింటి ముఖసరోజ
సురభి నిశ్వాసములఁ జిల్లఁబటించి యూయఁ
దార్చిఁగ నొకమారైన యాకాంక్షపురోగి, మామ!
వెగటుమందును జూక్కియు మిగులఁజేక. [illegible]

(తిలోయాగుఁడు. ౪ - ౧౮)

* లవణము=ఉప్పు; లావణ్యము. స్నేహంబు=నేయి; వలపు.

ఆ. ఎంత యలుకగొన్న నేమి? సత్పురుషుల
నోటనెట్లు చెడ్డమాట వెడలు?
రాహువదన గహ్వరమున నున్నను జంద్రు
కరము లమృతరసమె కురియుఁగాదె; ౨౦౬
(అవంతివర్మ. ౪-౧౯)

క. ఇతరులు దనుమన్నించినఁ
బ్రతిసేయఁగలేక దుఃఖపడినట్టులు, దు
ర్మతి నవమానము సేసిన
వెతనొందఁడు సజ్జనుండు, పేదఱికమునన్. ౨౦౭
(అవంతివర్మ. ౪-౨౦)

ఆ. కలహములను గూడ వెలికిరా, వాత్మలో
సమసి పోవు, సాధు జనులు విన్న
మఱుఁగుమాట; లోక్కమాఱుగ నాయువు
గడచినప్పుడగ్గిఁ గాలుఁగాని. ౨౦౮
(హాలుఁడు. ౪-౨౧)

తే. పూలగుత్తులతో జాజిపొదలు పెఱిగి
యంగణమునందు వాకిండ్ల కడ్డమయ్యె;
దారిఁజూచుచు నుండు నోదార్పుగూడ
నూరఁ బతిలేని యతివల కుండనట్లు! ౨౦౯
(వత్సుఁడు. ౪-౨౨)

ఆ. అతివ ప్రియుని జూచినప్పుడు సుఖమున
మునిఁగి కన్నుదోయి మూయదేని,
దాని చెవులమీఁదఁదవిలి వ్రేలెడు నల్ల
కలువపూవు లెవఁడు గాంచఁగోరు?   ౨౧౦

(వసంతసేనుఁడు. ౪-౨౩)

ఆ. అడుసునందుఁ జిక్కువడిన నాగలి యీడ్చి
మగఁడు సొలసి నిద్రఁదగిలి యుండఁ,
జిత్తమందు వలపు రిత్తవోవఁగ వాన
కాలమును శపించుఁ గాఁపుఁ బడఁతి!   ౨౧౧

(చుల్లోహుఁడు. ౪-౨౪)

ఆ. పూలమయములయ్యెఁ జాలగట్టెవి; మేను
దాఁకకున్న నుడుకు తాళరాని;
వాడలు చీల్చుచున్నఁగడుఁ దీపుగల వౌర!
మరునియమ్ము లొక్క తెఱఁగు గావు!   ౨౧౨

(హాలుఁడు. ౪-౨౬)

క. వలపుల రేఁచు; వియోగ
మ్ములఁ జావఁగ సేయు; వీసుఁబుట్టించును; త
ప్పుల నెల్లను మఱపించును;
పలుత్రోవలు సుమ్ము చెలియ! వానిగుణంబుల్.

(మాహవసేనుఁడు. ౪-౨౭)

ఆ. కటికవాఁడ! నిన్నుఁగనఁగోర, చెంగావి
వలువముసుఁగువైచి, వాయసములఁ
బళ్ళెరములనించి పాప మిల్లిల్లును
దిరుగ వెడలిపోయెఁ దరుణి యిప్డు. ౨౧౪

(ధనంజయుఁడు. ౪—౨౮)

తే. పొగదగిలి మాసి పిడుకనిప్పుకలకంపు
చెంది పోగులు సడలిన చిరుగు గుడ్డ
గప్పుకొనియుండ నీచలికాలమందు
పేదవాఁడని తెలియంగరాదె వాని? ౨౧౫

(అణ్ణాయుఁడు. ౪—౨౯)

తే. నేర్పుకాఁడవు; సూర్యుని నెపమువెట్టి
యెవ్వరికి మ్రొక్కెదవు వచియింపు కొడుక?
చిఱుతనగవులు క్రేఁగంటి కఱకుఁజూపు
లెక్కడను రావు వేల్పుల మ్రొక్కునప్డు.

(విగ్గహారాయఁడు. ౪—౩౨)

క. బుగులుకొను శోకభరమున
బిగిసినకంఠమున సగము వెడలుచుఁ బలుకుల్
తెగిపడఁగఁ బాట నెపమున
మగువా! యేడ్చెదవు తెల్పుమా యెవ్వనికై?

(అహాయుఁడు. ౪—౩౪)

ఆ. కనులు కానరాని కటికచీకటి రేయి;
వలసపోయె మగఁడు; వట్టియిల్లు;
దొంగలెవ్వరైన దోతురుసుమ్ము; ని
ద్రింపవలదు ప్రక్కయింటి వాఁడ! ౨౧౮

(అహాయుఁడు ౪-౩౫)

ఆ. క్రొత్తమొగిలు చూచి కోడలిప్రాణముల్
కదలుచుండ దానిఁగాచుచున్న
దితరచింత విడిచి, సుతుపాలి సంజీవ
నౌషధమ్ముపోలె, నత్తగారు. ౨౧౯

(విహాలుఁడు. ౪-౩౭)

ఆ. నీవు కానరాక పోవుడు, బాష్పంబు
వెల్లి పొంగిపొరలు వెడఁదకనుల
నీళ్ళువదలె నతివ నిన్నువెండియుఁజూచు
నన్నిసౌఖ్యములకు నందకాఁడ! ౨౨౦

(మణోరవాలుఁడు. ౪-౩౮)

ఆ. చనవుగల్గు తొంటి జనులందఱును జచ్చి
పోయియుండు జన్మభూమిఁబోలె,
నాఁటిరూప యౌవనములు పోయిన నిన్నుఁ
గాంచి యెట్టులోర్వఁగలను బిడ్డ? ౨౨౧

(పవరరాయఁడు. ౪-౪౦)

ఆ. జనులనడుమ వాఁడు సంతసంబున విచ్చు
కొనిసకనులఁ దనదు కోర్కి తెలిపెఁ;
అప్పుడు నిలువుఁజెమటలైన యంగంబుల
నింత గూడ దానికియ్యకొనియె. ౨౨౨

(జీలపవుఁడు. ౪-౪౧)

ఆ. వానిమీఁద నీకు వలపులేదేనియు
చెప్పుమ! వానిపేరు చెప్పినంత
ముద్దుగుమ్మ! నీదు మోమింత కానేల?
పొద్దుపొడుపు తమ్మి పూవుఁబోలె. ౨౨౩

(సుసీలుఁడు. ౪-౪౩)

తే. అలుకమానినికి పెనుగాలి, యంగమెల్ల
సుఖమునించెడు నెఱదాత, సురతనాట
కంబునకుఁ బూర్వరంగము, కౌఁగిలింత
చల్లగా నస్తే జగతి వర్ధిల్లవలయు! ౨౨౪

(౪-౪౪)

ఆ. చిన్నవాఁడ! నీవు కన్నులయెదుటనే
యుండ దినదినంబు నెండుచుండు
నిట్టియొడలుగల్గి, యెవరికి నడిగిన
నేమిచెప్పవలెనో యెఱుఁగ లేము! ౨౨౫

(మాణిక్యరాయఁడు. ౪-౪౭)

ఆ. చేరి మేము నిన్ను చెడిపెలముందఱ
మొదలు పొగడిపొగడి తుదకు నీవు
చేతఁ జిక్కకుండఁ జేసికొంటిమిగాని
యెవరి నాడుకొనఁగ నేలయిందు? ౧౧౬

(సంకరసత్తి. ర—౫౦)

ఆ. పువ్వులు గోసి తేరఁబోకు; దోసిటిసిళ్ళ
దేవతలకుఁ దనివి తీఱుఁ గొడుక!
మదిని నిల్పు మొక్కమాట; గోదావరి
గట్టులెపుడు నడతఁ గత్తరించు! ౧౧౭

(ణందణుఁడు. ర—౫౫)

ఆ. చొక్కకనులు మూయు సుదతిఁ జచ్చెనటంచు
విడిచి పాఱుకాపు వెడఁగుఁ జూచి,
పత్తికొమ్మ నగముపగిలిన కాయల
మొగమువంచి చేల నగియెఁబోలె. ౧౧౮

(జణ్ణందసారుఁడు. ర—౬౦)

ఆ. పుణ్యవతులు వడఁకి పులకించి నిట్టూర్పు
లూర్చి నాట్యమాడుచుండఁగలరు;
మగనిఁజూచినపుడు మావంటివారికి
నోడలఁ దెలివిమైన నుండదమ్మ! ౧౧౯

(రోలపవుఁడు. ర—౬౧)

ఆ. కానివారిసిరిని గాంచుట, వైద్యుండు
లేని తెవులు, విభవహీనులగుచు
బంధుమధ్యమందు బ్రిదుకుట, వలె, నీ వి
యోగదుఃఖ మెట్టులోర్తుదీని? ౨౩౦

(వామయేవుఁడు. ౪-౬౩)

తే. ఇంటిపెద్దల యెదురఁ దానెంతమనసు
నడఁచుకొని యుండినను, నీవు వెడలినపుడు
కనులు మూయుటచే తెప్పకొనలనున్న
దానికన్నీరు తటుకున ధరణిఁబడియె. ౨౩౧

(వాహావుఁడు. ౪-౬౭)

తే. మందబుద్ధివి, పెద్దలముందు నాఁడు
తెప్ప వేయక నీవంక రెడ్డికూఁతు
రించుకించుక మొగము మలంచిచూచు
చికిలి క్రిఁగంటి చూపులఁ జెప్పలేదె? ౨౩౨

(వహూరాహూఁడు. ౪-౭౦)

ఆ. ఎవనితోడనించు కెడఁబాటుగల్గిన
దేహమెల్లఁ జిక్కి తెల్లఁబాఱు,
నిదుర నిలిచిపోవు, నిడుదలౌ నూర్పులు
నతనితోడ నేటియలుక చెలియ! ౨౩౩

(హాలుఁడు. ౪-౭౪)

తే. సొగసుకాఁడ! మనంబున సురిగి సురిగి
నీకొఱకు నింక నేమరణింపఁబోను;
నిన్నె తలఁచుచుఁ జచ్చి వెండియును నీకె
చిక్కి వెతలను గుడిచి శోషింపనేల? ౨౩౮

(౪—౭౫)

ఆ. ఇచ్చకొలఁదిఁ దప్పులెన్నియైనను జేయు;
మన్నియోర్వనేర్తు మందకాఁడ!
నీదు సద్గుణములు నిండిన మాచిత్త
మందు దోసములకు సందులేదు. ౨౩౯

(మావురాయఁడు. ౪—౭౬)

తే. తెరువరికి రాత్రిపూట నిద్రించుకొఱకుఁ
గసరి తిట్టుచు నిచ్చిన గడ్డిమోపె
యేడ్చుకొనుచును మరలఁ దానీడ్చివేయు
చున్నదిల్లాలు కనుఁగొంటె! యుదయవేళ*

(అత్థుఁడు. ౪—౭౯)

---

* మొదలం ఉపచారము చేయలేక కోపము. తరువాత ని
రువురకును చెలిమి కుదిరినది. ప్రాతఃకాలమున అతని ప్ర
యాణముచే విరహ దుఃఖము.

ఆ. చేటులందు వెతలఁజెందరు! భయముల
గుండె చెడరు; సిరులఁ గ్రొవ్వుగొనరు;
ఎచ్చుదగ్గులందు నేకచిత్తముతోడ
నొప్పువారు సుమ్ము గొప్పవారు. ౨౩౭

(ప్రణాలుఁడు. ౪-౮౦)

ఆ. తనదు చెలిని తలఁచికొని నేఁటి పొద్దున
పాడుచుండె వాఁడెవండొ చెలియ!
చెఱకువిల్తు నంపకఱకులు దిన్న నా
మదిని బుండు గోటఁజిదుమునట్లు. ౨౩౮

(కేసవుఁడు. ౪-౮౧)

తే. ఎంత యాఁకలి గొనియున్న నిదిగొ చూడు!
దయితకరిణీముఖంబును దలఁచుచుండి
తినమనసురాని కుంజరమునకు వాఁడెఁ
దొండమునయందె తామరతూండ్లపిడుచ. ౨౩౯

(౪-౮౩)

ఆ, 'అలుక మానుచెలియ;' 'అలిగిన దెవ్వతె?'
'పడఁతి! నీవె;' 'ఒరులపైన నాకు
నేటియలుక?' 'ఒరులిఁకెవ్వరిచ్చట?' 'నాథ!
యీవె;' 'ఎట్లు?;' 'నాయదృష్టమహిమ?'

(కువిందుఁడు. ౪-౮౪)

తే. తిన్నఁగా నాదుకొనుఁడు; భీతిల్లవలదు;
పాపమీ మేను దయ్యాముల్ పట్టుకొనవు!
ఉన్నదున్నట్లు మేఘుంబులుఱుము, బెదరి
భ్రాంతి గొనియున్న పథికునిభార్యగాని. ౨౪౧

(దుర్ధరుఁడు. ౪—౮౬)

ఆ. 'ఎవరిఁదలఁచు చుంటివే?' యని యడిగిన
'నెవరుగలరు నాకు భువి?' నటంచు,
గోలుగోలుమనుచు గొంతెత్తియేడ్చి యా
యింతి మమ్ముఁగూడ నేడిపించె! ౨౪౨

(సురహివచ్ఛుఁడు. ౪—౮౯)

ఆ. చెడుగుదాన! కాళ్ళఁబడినాఁడు; నీపతి
నింకనైన లేవనెత్తవేల?
వలపులెంత గట్టివాఱిన వయ్యును
ఇదియె వినుము వానికెల్లమేర. ౨౪౩

(హాలుఁడు. ౪—౯౦)

ఆ. పచ్చరాతి సూదిఁ గ్రుచ్చిన ముత్యంబు
పగిది, గరికతుదను దగులు నీటి
బొట్టుఁ ద్రాఁగుచుండెఁ బొడువుగ మెడసాఁచి
కంటె! నెమలి వానకాలమందు. ౨౪౪

(పాలిత్తుఁడు. ౪—౯౪)

ఆ. మొదలు చెక్కుటద్దములదాఁక నపరంజి
కమ్మలెప్పుడుఁ దాల్చు కలికిచెవులు
దాల్పవలసె నేఁడు తాటాకుచుట్టల
జోడు; కాలమహిమ చూచినావె? ౨౪౫

[౪-౯౮]

తే. మండుచుండెడు వేసవియెండవేళ
నరుగుచుండెడు తెరువరికైనఁగాని,
మదిని నెలకొన్న ప్రియురాలి వదనచంద్రు
పండువెన్నెలవెల్లి తాపంబునణఁచు. ౨౪౬

[మంగలకలసుఁడు. ౪-౯౯]

ఆ. మండెదేని మండు; మాఁడెదేనియు మాఁడు?
పగిలెదేని పగులు పాడుమనస!
వాఁడు తగినవాఁడు గాఁడని యొకమాఱు
నిర్ణయించినాను నేఁడు మొదలు. ౨౪౭

(హాలుఁడు. ౫-౧)

ఆ. వెడఁద మూతితుదను వెడలినవాఁడియఱ
కోఱపంటితోడి కొడుకుఁ జూచి,
తల్లిపంది తనకునొల్లకున్నను మేయు
నూరి ప్రక్కతోటనుండు యవలు!* ౨౪౮

(విగ్రహుఁడు. ౫-౨)

---

* ఎవరైన నదలింప వచ్చిరేని కొడుకు పౌరుషము ప్రకటింప నవకాశము లభించునను పొగరుతోడి యాశ తల్లిపందికి.

క. ఇలమీఁద నశోకమ! కా
వలసినదే యింతకన్న భాగ్యము నీకుఁ!
లలనారత్నంబుల చే
తులతో నీచివురు పోలుతురు గద రసికుల్.

(కర్ణిల్లుఁడు. ౫-౪)

క. కొడుకునకును దయితునకును
నడుమను గూర్చున్నవేళ నఖముఖముల రా
పిడిచే నిల్లాలికిఁ జ
న్గడవలలోఁ జేపునొక టొకటి పులకించుఁ!

(హాలుఁడు. ౫-౯)

ఆ. మరులుకొల్పు నింత చిఱుత ప్రాయమునందె;
జుత్తెఁడైన లేదు చూడు మరల!
పెరిగెనేని రెక్కిబిడ్డ యనర్థంబు
దెచ్చు నిజము వినప్పుఁదీగవాలె!   ౨౫౧

(భోజయుఁడు. ౫-౧౦)

ఆ. బురదయెల్ల నెండి పోవఁ దాఁబేళ్ళను
మీలు వెట్టఁజిక్కి మిడియుచుండ,
నేఁడు గంటిమెప్పుడుఁ జూడని దీ తటా
కంబులోని నేల కాలమహిమ!   ౨౫౨

(౫-౧౪)

ఆ. దొంగతగులములకు లొంగి చీకటియంచు
వలసినట్లు తిరుగవలదు బిడ్డ!
కానఁబడెదు తొంటికంటెను మిగులఁ జీ
కట్లయందు దీపకళికవోలె! ౨౪౩

(బహ్లాయంతుఁడు. ౪-౧౪)

క. అడిగిన బదులాడదు, క
న్నడు వారలమీఁద రేగిపడు, నూరక యూ
చెడిపె గను, మేటిలోపలి
మడువు పొదలు చిచ్చుదగిలి మండుచునుండన్.

(రోలమేవుఁడు. ౪-౧౬)

తే. నిజము మేమెల్లఁ జెడితిమి; నీదిమచ్చ
లేనికులము! పతివ్రత! లేచిపోవె!
కాని, మేమెవ్వరమును మంగలిని వలచు
దంటలముగా మొకానొక దానిఁబోలె! ౨౪౪

(పాలితుఁడు. ౪—౧౭)

క. నిద్దుర గందురు; చెప్పిన
సుద్దులు వినఁగలరు; పలుకుచోఁ దడఁబడ; రే
పొద్దు నినుజూచి యెఱుఁగని
ముద్దియలదిసుఖము, మదనమూర్తి! జగమునన్

(దేవమేవుఁడు. ౪-౧౮)

క. కలలో దొరకెడు లిబ్బుల
వలెఁ, జూచినయట్లె మఱుఁగువడి పోయెడు నీ
వలపులకు లోఁగి, పలుతలఁ
పులతోఁ బిన్నమ్మ! మోసపోతిమి గదవే!

(గా ౨౮)

ఆ. ప్రియులు గౌఁగిలించు వేళలఁ జనులపై
రత్నహారములను రమణులూడ్తు;
రెంత సుగుణవంతులేనియు నవమాన
మొందరొక్కొ కాలమొదవినపుడు! ౨౫౮

(గా-౨౯)

ఆ. వేఱు తెఱఁగు చూడవే లాఁతి చిచ్చుల
వలెను గాదు పాడువలపుఁ జిచ్చు!
నీరసంపు టెదల నాఱి పోవుచునుండు;
మండుచుండు సరసమానసముల! ౧౫౯

(గా-౩౦)

తే. మన్ననల నట్లు పెరిగిన; దన్నినాళ్ళ
చెలిమిచే వేఱుబలిసి నిల్చినది; చూడు,
ప్రేమ వృక్షంబు; పడిపోవు వేళ నింత
చప్పుడైనను లేదేమిచెప్ప నక్క! ౨౬౦

(హాలుఁడు. గా-౩౧)

ఆ. తీపుమాటలాడఁ దెగి చేదులాడితి;
వెతఁడు కాళ్ళఁబడిన నరయవైతి;
వలిగిపోవ నాఁపవైతివి! పోలయల్క
నెవరికోడకుఁ బూనితింకఁ జెలియ! ౨౬౧

(గీ-౩౨)

ఆ. తుడుచు నొక్కమాఱు, కడుగు నింకొకమాఱు,
కొసరి యొక్కమాఱు గోటఁ జిమ్ము;
ముగుద యెఱుఁగలేదు, మగఁడు చన్దోయిపై
నాఁటియున్న గోటికాటుఁ గంటె! ౨౬౨

(గీ-33)

ఆ. యౌవనంబువలె నుదారపయోధర
లీలఁ బొలుచు వానకాలమరుగ,
మొదటి తెల్లుఁబూవు మొలచెను, భూదేవి
శిరమునందుఁ గురుల నరపువోలె. ౨౬౩

(గీ-3౪)

క. ఉడుగని జలధారల నెడు
నిడుదాళ్ళులఁ గట్టి యీడ్చి నిక్కియు బలిమిన్
బుడమిఁ బయికెత్తలేకా
ర్చుడుగతి నడిమెడిని గంటిరే మొగిలు దివిన్!

(గీ-3౬)

ఆ. ప్రియుఁడు గడువుదినముఁ జేర్కొన్న వేళలో
నొప్పుకొంటి; వున్నదున్నయట్లె
పాడుమనస! కలఁగఁబాఱెద విపుడు; న
మ్మించి నన్నుఁజెఱుప నెంచినావు! ౨౬౫

(౫–౩౮)

ఆ. నిండు జవ్వనంపు నిగ్గులు దేఱు క
పోలమూలమందుఁ బొలఁతి కదిగో!
చెవిని వ్రేలుచుండు పువుగుత్తి వంగి లా
వణ్యరసముఁ ద్రావుపగిదిఁ దోఁచు. ౨౬౬

(౫–౩౯)

ఆ. అంగములు చెమర్ప నయ్యెందకానిఁ జే
ర్కొనుచు దూతివెంటఁ గొసరి కొసరి
చెప్పినదియె మరలఁ జెప్పుచుఁ గామిని
కడకు వానియింటికడకె వచ్చె! ౨౬౮

(౫–౪౦)

క. నను గొట్టునమ్మననె వా
నిని గొట్టెదవేని, మదన! నే మఱుజన్మం
బునఁగూడ నాదు జీవం
బును నీపాదములఁబెట్టి పూజింతుఁ జుమీ.

(౫–౪౧)

౮. సిగ్గులేనివాఁడ! చేసిన మేలును
మఱచువాఁడ! నీదుకోఱకు వాన
కాలమందు రాత్రివేళఁ ద్రొక్కిన యూరి
బురద నేటికైన మఱవలేను. ౨౬౯

(౫—౪౫)

౯. ప్రియము నయములైన పల్కుల తెగవేఁతు;
ఇచ్ఛకంపునుడుల యచ్చువేఁతు;
మనసు లెఱుఁగునట్టి! మఱి వాని భేదంబు;
అపరంబు లోకాలకైన నేమి? ౨౭౦

(౫—౫౦)

౧౦. పట్టి పెదవులందుఁ బుట్టినవీమాటు;
లిట్టివెన్నియైన నేమి ఫలము?
మనసునుండి వెడలు మాటల తీఱది
వేఱు; నిల్వకిందు వెడలిపోఁక! ౨౭౧

(౫—౫౧)

౧౧. అతివ! తెలియకుండ నడిగెద; ప్రియులను
బాసినప్పు డాఁడవారికెల్లఁ
జప్పు మున్నయట్లు చేతులగాజులు
పెరిగి తమకుఁదామె పెద్దవగునొ? ౨౭౨

(౫—౫౩)

తే. చుట్టుఁదిరుగును; వగగొని సురుగు; మరలు;
చక్కఁబయికెత్తెఁ దొండము సాఁచిచూచు;
బురద దిగఁబడియున్న కుంజరముఁగాంచి,
వలపు సంకెళ్ళచేఁ గట్టువడిన కరిణి. ౨౭౩

(౫–౫౪)

ఆ. నీదు చూపుదారి నిలిచెదు; తిరిగెదుఁ
బ్రక్కలందు; ముందు పరుగులిడెదుఁ
గులుకులాఁడి; చేతిమొలదీగతో నిమ్మ
గట్టిదెబ్బ యొకటి! కాఁపుకొడుక! ౨౭౪

(౫–౫౬)

ఆ. గొల్లదొడ్డినడుమఁ గొవ్విన తుంటరి
కోడె వాఁడికొమ్ముఁ గొనల మెల్లఁ
గనులు గోకికొనుచుఁ దనదు సౌభాగ్య సం
పదను జాటుచుండు మొదవుఁగంటె! ౨౭౫

(౫–౬౦)

ఆ. పాదములకు మ్రొక్క బలిమి ముద్దులుగొనఁ
గలుగు పెక్కుసౌఖ్యములను నెల్లఁ
గోలపిల్ల! చెఱుచుకొంటివిగదె వానిఁ
జూచినంత నలుకసుద్ది మఱచి! ౨౭౬

(౫–౬౫)

ఆ. లేడికనుల ముద్దులాఁడి! నేఁటికినింత
యలుక చాలు! మఱలనలుగవచ్చు;
నిండు చందమామ నిగ్గులతోఁడి యీ
రేయి సొగసుచూడు మాయఁదోడఁగ. ౨౭౭

(నా—౬౬)

ఆ. దీనులైనవారి తేఁకువ దీర్చి ర
క్షింప నేర్చువార లిరువురిలను;
పార్వతీశుఁడైన పరమేశ్వరుఁడు, రాజ
వల్లభుండు శాలివాహనుండు. ౨౭౮

(నా—౬౭)

ఆ. ఊరికెల్లనున్న దొక్కటియే కదా
పాది)చెట్టు రెడ్డివారియింట;
అత్త! దానిపువ్వులు నెత్తిపై మఱఁదిగా
రిన్ని ముడుచుకొనుట యేమిబాగు! * ౨౭౯

(నా—౬౯)

* రెడ్డివారియింట నితనికి పూవులిచ్చిపంపువా రెవరో యను
న్నారని వదినెకు సందేహము.

ఆ. పేదరాలు నిండు వేవిళ్ళకాలమం
'దేమివలయు'ననుచు నెంద ఱెన్ని
మాఱు లడుగుచున్న 'మంచి నీరే'యను
మగనిఁ గలఁతవెట్ట మనసురాక! ౨౮౦

(౫-౭౨)

తే. పొలఁతి! చెప్పెడువారి మాటలకె వలచి
డబ్బులాడెదు గాని, చూడవు నిజంబు
వాని; చూచినయెవ్వతెకైన నిట్టు
నిమ్మళంబుగ నంగముల్ నిలువఁగలవె? ౨౮౧

(౫-౭౮)

తే. నీకొఱకు వేచి, కన్నులు నిదురలేక
వాచియుండఁగ, సొగసులు వమ్మగాఁగ,
చిన్నఁబోవుచు వగకాఁడ! చెలులతోడఁ
జెప్పుకొనుటకు నోర్వదా సిగ్గులాఁడి! ౨౮౨

(౫-౮౨)

ఆ. బ్రిదుకు బొంగరంబు వంటిది; విరహాగ్ని
సైఁపరాదు; మేను సన్నగిల్లె;
చెలియ! యింకనేమిగలదు? నీవెఱుఁగుదు
వానితోడఁ జెప్పవలయుమాట! ౨౮౩

(౫-౮౬)

కం. పెఱతప్పుల కలిగిన నొక
తెఱఁగున నెట్టులైన నరులఁ దేర్పనగుఁ జెలీ;
సరిపడని తప్పుచే ని
త్తఱినగ్గిన వాని నేవిధంబునఁ దేర్తుఁ? ౨౧౮

(శ్రీ– ౧౧)

ఆ. వచ్చి చూచుచుందు విచ్చుకాలాడుదు;
వింతె మంచితనము లెమ్మకాఁడ!
ఎవరి మనసులోన నేముండునో యది
తెఱచిచూపి యెవరు తెలుపఁగలరు? ౨౧౭

(శ్రీ– ౧౯)

ఆ. దయితుఁ జేర విఘ్నమయి పాడువెన్నెల
నీరు గగనసరసి నిండిపోయె!
చెలియ! చంద్రికిరణముల గొట్టముల యూరాట
లెంత వేచియున్న నెండిపోవు! ౨౧౬

(శ్రీ– ౯౦)

ఆ. ఊరఁ గొడుకులేకయుండఁగఁ గోడలు
వచ్చి కాళ్ళమ్రొక్క వంగినపుడు
గాజులెల్ల జారఁగాఁ జూచి కడుఁగోప
కత్తెయయ్యె, నేఁడ్చె నత్తగారు. ౨౧౨

(శ్రీ– ౯౩)

తే. మలయ మారుత సౌరభములకు నోర్వ
వనుచు నన్నిల్లు వెడలనీద త్తగారు;
పెరటి యూడుగు పూవుల పరిమళంబు
గొట్టుకొని వచ్చినను జచ్చినట్టుగాదొ! ౨౮౮

(౫-౯౮)

ఆ. వనితమొగముఁ జూచుచును వాఁడు, వాని మొ
గంబు నొడలుమఱచి కనుచు నదియు,
ధన్యులైతి మనుచుఁ దలఁచెద, రాల్మగ
లారులు పుడమిలేక యున్నయట్లు. ౨౮౯

(౫-౯౯)

ఆ. వీడుకొన్న వేళ వెలవెలనైన యి
ల్లాలి మొగము చూచినట్టులెల్ల
బందెగాళ్ళువడఁగఁ బయనంపుమాటయే
తలఁపనేరఁడయ్యె దారికాఁడు. ౨౯౦

(౫-౧౦౦)

ఆ. సూది గ్రుచ్చుకొన్న చోట రోకటఁ గొట్టు
వారు పాడుజనులు; వీరికొఱకు
ఒక్కయూరనుండియును రెండుకన్నుల
నిండఁ బ్రియునిజూడ నేరనమ్మ! ౨౯౧

(౬-౧)

ఆ. నిన్ను వేఁడుకొందు; నేఁడొక్క పూట న
న్నేడ్పుచుండ నడ్డగింపవలదు!
ప్రియుఁడు రేపు మఱల వెడలినప్పుడు చెలి!
భూమినున్న నేడ్వఁబోను లెమ్మ! ౭౯-౨

(౬—౨)

ఆ. నిన్నుఁ జూచువేడ్క నీసద్దువిని యెన్ని
యడుగులింతి వేగ నరుగుదెంచె,
వెనుక కన్నియడుగులును మోయవలసెను,
నీవుచూపుదాఁటి పోవ, దాని. ౭౯ ౩

(౬-౫)

ఆ. బొమల ముడులు మత్సరమును నీసునులేక
యెండినట్టులుండు రెండుకనుల
నతఁడు నన్నుఁజూచు నందఱివలె; నింకఁ
జిక్కిపోక యేమిసేతు నత్త! ౭౯-౪

(౬-౬)

ఆ. ఎప్పుడు మదికిఁ గూర్తు; వెగ్గలు చేయవు;
నిజముగాని, ప్రేమ నిండియుంట
నమ్మకంబు లేదు నాకు నీయెడ; ధైర్య
మాఁడువారికేది? యందకాఁడ! ౭౯-౫

(౬-౮)

ఆ. ఇంకనొకటి వచ్చు నిప్పుడో యప్పుడో *
మంకుమనస! దుఃఖమాత్రమునకె
యేలయిట్లు మిడుక? నింతట ముగిసెనే
పరుల సొత్తుకాశపడిన నీకు! ౨౯౭

(౭-౯)

ఆ. సుగుణవంతురాలు, సుందరి, నిజమది;
నేను బనికిరానిదాన నిజము;
కాని యొక్కమాట; దానిబోలఁగలేని
వారలెల్లఁ జావవలయునేమి? ౨౯౮

(౭-౧౧)

ఆ. కలిమి లేమియును సుఖంబును దుఃఖంబు
దెలిసినడచి, యిల్లుదీర్పఁగల్గు
వారె సతులు; లాఁతివారలు భర్తల
కంటియుండు ముప్పులంతె, కొడుక! ౨౯౯

(౮-౧౩)

---

* మరణమని భావము.

తే. అలఁతి నగవులె చీవాట్లు; హద్దుమీఱ
పలుకు నుపచారములె మదిఁగలఁచు పనులు;
కంటఁబడి వెట్టుకొనుటయె కలహవిధము;
లరయ నిట్టిది మంచి యిల్లాండ్ర నడత. ౨౯౯

(౬—౧౩)

ఆ. జనవిరుద్ధమైన పనిగాన వానితో
మాటలాడకున్న మానెఁగాని;
యెదురు పడినవాని నెట్టిశత్రువునైన
నెవరు చూడకుండ నేఁగఁగలరు? 300

(౬—౧౪)

ఆ. పేదవాఁడు గూడఁ బ్రియురాలు కైవసం
జేని ధనికునట్లె యెంచుఁ దన్ను;
ఉర్వియెల్లఁ జేతనున్నను బ్రియురాలు
లేనివాఁడు తలఁప లేనివాఁడె! 301

(౬—౧౫)

క. ఆయూరి సొగసు, నామా
ప్రాయము, నావయసుమగల వైభవముఁ గథా
ప్రాయముగఁ జెప్పుకొందుఁ జె
లీ! యందఱు; మేము నాలకించెద మిచటన్!

(౬—౧౬)

తే. మోవి చెక్కిళ్ళు కన్నీట మునిఁగి యదరు
చుండ వెడనవ్వు నవ్వుచు నువిద పలికె:
'ఇఁకను నీపయిఁ గోపింపనేల? బాస
చేసి యొప్పించుగతికి వచ్చినది ప్రేమ!' 303

(౬–౧౮)

ఆ. వన్నెనేయి పూసికొన్న నా మోమును*
గూడఁదమిని ముద్దులాడుఁ దొలుత;
ఇపుడు చూడుఁ! నన్ను నింతసింగారించు
కొన్నఁ దాఁకుటకును గొంకు వాఁడు! 304

(౯–౧౯)

ఆ. సిగ్గు విడిచి, నడత చెడఁగొట్టుకొని, లోక
మ్మెల్ల నపయశంబు నెత్తిచాఁటి,
యెవనికొఱకుఁ జెలియ! యుబ్బితి, వాఁడె నా
పాలి కన్యుఁడైనవాఁడు నేఁడు! 305

(౬–౨౪)

---

* ఆ కాలమున రజస్వలలు గుర్తుగా మొగమున వన్నెగలిపిన నేయిపూసికొనుట దేశాచారమని వ్యాఖ్యాత.

గా. మొదటిశతకము ప. ౨౨

క. పలువరుసలు దోఁపని న
వ్వులు, ముంగిటికడప దాఁటిపోవని గమనం
బులు, నెమ్మిగ మెత్తని చూ
డ్కులుఁ బద్ధతులివియసుమ్ము కులవధువులకున్.

(౬—౨౫)

ఆ. "ఇంత పొఁగరు కేమిహేతువు? నడచెద
వడుగుమీఁద నడుగులిడుచు; బంది!"
పెదవులందు నగవు బిగఁబట్టి యదిపల్కెఁ:
"దొంగ! యింతలో నెఱుంగఁగలవు!"* ౩౦౭

(౬—౨౭)

తే. ఎందుఁజూచిన నందెల్ల నెదుట వ్రాసి
పెట్టినట్టుల నీవు కాన్పింతువెపుడు;
ఏమిచెప్పుదు! దిక్కులందెల్ల నంద
కాఁడ! నీ పటముల వ్రేలఁగట్టినారొ! ౩౦౮

(౬—౩౦)

---

* నా భర్త వచ్చి నన్ను రక్షించి నిన్ను శిక్షించునని భావము.

ఆ. తొలఁగి నిలుచుఁ; గొమ్మ దులుపును; కొఱకొఱ
మనుచు గోళ్ళఁబఱుకు; నదిగొ కోఁతి;
తొలుతఁ గుట్టినట్టి తుమ్మెదయనుచు నే
రేడుపండుఁ దాఁక నోడుఁ జూడు! ౩౦౯

(౬—౩౧)

ఆ. అకుపొదలనడుమ నల్లనవ్రేలాడు
దూలగొండియాకుఁబోలె నున్న
యాఁడకోఁతిచేతి నంటదు మగకోఁతి
దురద దగులుననుచు వెఱచి కంటె! ౩౧౦

(౬—౩౨)

ఆ. పరువులెత్తు జనము, మొరసెడు వాద్యము
లలబలంబుగలిగి, యకట చూడు!
వాఁడొకండు లేడు నేఁడదే పండుగ
కాలుచున్న యూరికరణిఁ దోఁచె. ౩౧౧

(౬—౩౩)

ఆ. పనులు ముగియకుండ మునుమున్నె తెరువరి
యింటి త్రోవఁబట్టి యేఁగఁ జూచి,
కొండమల్లిపువుల నిండునవ్వుల నవ్వెఁ
బోలెఁ గ్రొత్త వానకాల మత్త! ౩౧౨

(౬—౩౪)

ఆ. మీఁదికెక్కివచ్చు మేఘంబులను జూచి,
బ్రదుకుమీఁది యాశవదలుకొనుచు,
కనుల నీరు నిండఁగాఁ బాంథునిల్లాలు
చిన్నికొడుకు దెసకుఁ గన్నువఱపె. ౩౧౩

(౬—౩౮)

తే. మెండుకొని మిద్దెబంగలనుండి కురియు
వాననీళులఁ దోఁగిన ప్రాఁతయింట
నానకుండిన చోటును నాన్పుచున్న
దకట! కన్నీళ్ళఁ బాంథునిల్లాలు చూడు. ౩౧౪

(౬—౪౦)

ఆ. మలయ మారుతంబు పొలయదు; మామిడి
కొమ్మలందు మొగ్గ కూడుకొనదు;
కాని, కలఁతగొన్న మానసంబె వసంత
కాలమనుచుఁ దెలుపఁగలుగు నత్తె! ౩౧౫

[౬—౪౨)

ఆ. కారణంబు లేక కడునాసతో నిట్లు
తేఁటిగుంపు మావితోఁటలందుఁ
మలయఁజాలదెపుడు మగువరో! పొగతీగ
లగ్గిలేక యెట్టులాడఁగలవు? ౩౧౬

(౬—౪౩)

క. దిక్కులు సూచుచుఁ బాడుచు
సొక్కిపడుచు నావులించుచును నిట్టూర్పుల్
గ్రుక్కుచు నేడ్చుచుఁ గుంటుచుఁ
బోక్కెదు! నీకేల దారిపోకలు పథికా? 3౧౭

(౬—౪౬)

ఆ. అత్త పడినదింట మత్తెక్కి; పతి పోరు
ఊరికేగ; కుక్క దోరిపోయె;
ప్రత్తిచేను విఱుగఁబడ మేసె నెనుబోతు;
దీని నతని కెవరు తెలుపువారు? 3౧౮

(౬—౪౯)

తే. బైటఁగొని పోవె పడకింటి పంజరంబు
లోని గోర్వంక నెచ్చటికైన, నత్త!
పాడుపులుఁగిది; రేయి మేమాడుకొన్న
చనవుమాటలు సాటించు జనులకెల్ల. 3౧౯

(౬—౫౧)

ఆ. నిడుద కురులు చూడు! నీళ్ళాడి లేచిన
తఱిని గోమలాంగి పిఱుఁదులంటి,
బంధనంబువలని భయముచే నేడ్చెడిఁ
బోలె, జాఱు నీటిబొట్లఁ జూడ. 3౨౦

(౬—౫౫)

ఆ. చేట కాలిపోయె; సెనగలు వేఁగలే;
దత్తగారి కింట నలుకపుట్టె;
చూడకుండమునుపె వాఁడేగె; నన్నియు
చెవిటిమొదుటఁ బట్టు సెంకులయ్యె! ౩_౨౧

(౬—౫౭)

తే. కన్నుఁగవ విచ్చిచూపులు గదలకుండఁ
బులకరించు చెక్కిళ్ళతో, జలకమాడు
వేళ, నీటమునింగిన ప్రియుల కౌఁగి
లింపుసుఖములఁగంటె! తెల్పదరు సతులు.

(౬—౫౮)

తే. పగళులంతయుఁ గార్కొనఁ బఱచు వాన
కాలమందలి క్రొత్తమేఘంబు లుఱుమఁ
గడుమ్ముదంబున నెమిళులు మెడలుసాఁచి
యాడునాటలు కనుపండువయ్యెఁ గంటె! ౩_౨౩

(౬—౫౯)

ఆ. కొమ్మతోడఁ జిమ్మికొట్టినఁ బిసపిస
మీఁది కెగిరి, గోటమీఁటినట్టి
వీణఁబోలె, గేదెవీఁపున దోమలు
నూఁతవెట్టుఁ గంటె గుంపుగట్టి! ౩_౨౪

(౬—౬౦)

తే. తుఱ్ఱుమని మీఁదికెగిరెడుఁ దొఱ్ఱనుండి
గండుఁ జిల్కలవే! శరత్కాలమందు,
జ్వరము దగిలిన మ్రాను నెత్తురును బిత్తె
మొక్కమాఱుగఁ గ్రక్కుచు నున్నయట్లు.

(౬—౬౧)

తే. కడిమి పూఁదావి మూర్కొని కనులనీరు
గార్చికొనియెద వేల? యోదార్చికొనుము;
వయసువాఁడవు; పథిక! వెండియును నిల్లు
సేరి నీచెలిమోము దర్శింపవలదె? ౩౧౬

(౭—౭౫)

ఆ. ఇనుపగుండెవాఁడ నేను; నామీఁద నే
యుఱుముకొనుము సత్తువున్నయంత!
కాని, వ్రేలుకురులదాని ననాథ నా
చెలిని జంపవలదు, జలధరంబ! ౩౧౭

(౭—౭౭)

తే. సాంధ్యరాగంబులోపలి చంద్రరేఖ
నెలమొదలివాఁడు కనులఁదవ్వేడిని గంటె,
పలిప చెంగావిపైఁటలోపలఁ జెలంగు
క్రొత్త మగనాలి గుబ్బ గోరొత్తువోలె. ౩౧౮

(౬—౬౯)

ఆ. ఆకసంబువంక నక్షత్రల చూచెద
వోయి మఱంది! నీకు నుబుసుపోదు!
ఇంటఁ జూడరాదె యిల్లాలి మెడమీఁద
నర్ధచంద్రరేఖ లన్నియుండ! ౩౨౯

(౬-౨౦)

ఆ. వలపుటగ్గి పొగలవలె, లోకమును మరుల్
గొలుపు నెమలియీఁక కుంచెవోలె,
ప్రియమునకు సిడెము పగిది-నమ్ముగుద మో
చెడిని గంటె సురభి చికుర భరము. ౩౩౦

(౬-౨౧)

ఆ. చోరజనులు సారెసారెకుఁ జూతురు
భయముఁ గోరికయును బైకొనంగ,
వీరవరుని పత్ని వీఁగుఁ జన్నులఁ, బొమ్ము
గాచుకొన్న లిబ్బికడవలట్లు. ౩౩౧

(౬-౨౬)

ఆ. చూడు వింధ్యశిఖరి సొబగు! వర్షర్తుల
శ్రీ నవపయోధరములు మేను సోఁక,
అన్నికడల మొలచుచున్న లేఁబచ్చిక
గుంపు పేరఁ బులకరింపఁ దొడఁగె. ౩౩౨

(౬-౨౭)

ఆ. పెనుమొయిళ్ళగుంపు పనిపూని, పట్టి, యొం
డొంటఁ బంతగించి, యుఱిమి, యదిమి,
మూసికొన్న, నేమిమోసమో యెఱుఁగము
గాని, యాకసంబు కాఱఁదొడఁగె! 333

(౬—౪౦)

ఆ. మగువ! యిట్లు తిరుగమరగిన ప్రియుని సౌ
భాగ్యగరిమ మెంతవట్టు నిలుచు?
వలపుడప్పిఁ జిక్కి చెలులు క్రేఁగంటి చూ
డ్కులను దార్చి పట్టుకొనుచునుండ. 33౪

(౬—౪౧)

ఆ. ఇంటియాలు; కౌఁగిలించుకో; తొలుకోడి
కూయ బెదరి మేలుకొన్నవాఁడ!
ఇరుగు పొరుగువారి యిండ్లంచు నీయింటఁ
గూడ నిట్లు వెఱపుఁ గొనకు సుమ్మి. 33౫

(౬—౪౨)

ఆ. కడిఁదిగాడ్పు వచ్చి మెడఁబట్టి కొండపై
నుండి బలిమిఁద్రోయ నొడలు చిదిగి
చెడిన కాఱుమొగిలు జీవంబువలె, నూఁగు
లాడు గుటుకుగుటుకు మనుచు మెఱుపు. 33౬

(౬—౪౩)

క. పొగరెక్కి దేశదేశము
మగవారలు తిరుగు తప్పు మగువలదే; మె
ల్లఁగ నొకరిద్దఱె బ్రదుకులు
ముగియువఱకు నీవియోగములు తెగవు భువిన్.

(౬—౭౬)

ఆ. తామసంబు చేసెదవె! చావనున్నదా
పిచ్చి పిల్లయిపుడు! పిన్నవాఁడ!
నీ మొగంబుఁ జూచెనేనియు బ్రదుకును;
సందియంబు వలదు; నరగఁబొమ్ము! ౩౩౮

(౬—౭౭)

ఆ. కాఱుచిచ్చు నాలుకల యెఱ్ఱవన్నియల్
గ్రమ్మియున్న కాననమ్ము విడిచి,
పోదు లేడిపిల్ల, పూచిన మోదుగు
మ్రాఁకులంచు నకట! మదిని దలఁచి. ౩౩౯

(౬—౭౮)

ఆ. గోరువంక పెద్దవారి ముందఱఁ బడ
కింటిలోని సుద్దులెల్ల నపుడు
చదువ మొదలుపెట్టుసరికి-మాయమ్మ! యెం
దేగి చొచ్చుటకును నెఱుగనైతి! ౩౪౦

(౬—౭౯)

ఆ. అత్త! ముల్లుతీవయందదియేమియో
కలదు గొప్పగుణము; తెలియలేము
గాని; తేఁటులెల్లఁ గన్నులతోడనే
దానిఁ ద్రాగివేయఁ దలఁచుచుండు! ౩౪౧

(౬—౯౧)

క. రూపన్న పెద్దికూఁతురి
రూపే యగుఁగాని యొరులరూపును రూపే!
యూపల్లెవారు వేలుపు
లై పోయిరి దాని ఱెప్పలార్పక కనుచున్! ౩౪౨

(౬—౯౨)

ఆ. అంబురాశిఁ ద్రచ్చి యన్నికష్టములతో
నమృతరసము దేల్చి రమరులెల్ల;
తమకు మిగులఁ గూర్చు తరుణులకెమ్మోవి
రుచియె వారెఱుంగరో! తలంప. ౩౪౩

(౬—౯౩)

ఆ. చేతికోలఁది నీడిచినవాఁడియమ్ముచే
నాయమందు గాయమైన లేడి,
'ఇదియె కూర్చునిత్తు తుదిచూప' టంచును
మొగము దిప్పి చాలఁబ్రొద్దుసూచె. ౩౪౪

(౬—౯౪)

ఆ. ఎక్కరానిచోట నొక్కమామిడిపండు
వ్రేలుచుండఁ జూచి బిడ్డఁడేడ్వ,
నీదు శత్రుగృహిణి నిలఁబడి వేఁడెను
దారివచ్చి పోవువారి నెల్ల! ౩౮౫

(౬—౯౫)

ఆ. పూవులమ్ముదాని భుజమూల సౌందర్య
దర్శనంబుచేతఁ దనివిసనక,
తరుణవిటుఁడు చుట్టు దిరుగుచున్నాఁడు
చూడు! వట్టి బేరమాడుకొనుచు. ౩౮౬

(౬—౯౮)

ఆ. ఒకటి నొకటి ప్రోచుటకు వింటికెదురుగాఁ
జొచ్చుచుండు జింకజోడుచూచి,
మనసునొచ్చి, బాష్పమునఁదోఁగు పెనువిల్లు
వేఁటకాఁడు జారవిడిచె నపుడు. ౩౮౭

(౭—౧)

ఆ. అందకాఁడ! నిలువుమయ్య; నీకొక్కతె
సుద్ది చెప్పవలయు;—వద్దులెమ్మ
కాకయున్న—తనకుఁగాని పోకలఁబోవు
చంచలాత్మ యదియె చావనిమ్మ! ౩౮౮

(౭—౨)

ఆ. అడ్డులేని తిరుగులాటలు నవ్వులా
టలకు నెల్ల మొదలు జలము విడిచి,
వెనుకఁ గోడలు చెడిమునుఁగు సంసారంపుఁ
బెద్దబరువు మీఁదఁబెట్టుకొనియె. ౩౪౯

(౭-౬)

తే. వానిచెంతకుఁ బోదువుగాని, యాత్రి
మేల చెలి? చందురుండు పైకెక్కనిమ్మ;
పాలలోఁ బాలుగలిసిన పగిది, నెవఁడు
నీమొగము గుర్తుపట్టు వెన్నెలల నడుమ? ౩౫౦

(౭-౭)

తే. గోధనంబులు విడిచిన గొల్లదొడ్డి
కరణి, ద్రవ్యంబులేని మందిరముపగిది,
వట్టిపోయిన సెలయేటి వాయిపోలె,
దాని మొగమయ్యె నీవు కఱ దాఁటి పోవ. ౩౫౧

(౭-౯)

ఆ. సిగ్గులాఁడి కేమిచెప్పెదు? నిను నాఁడు
గన్నయపుడు పుట్టియున్న వలపు,
మనసునందె యడఁగి మాసిపోయెకిని తై
కొనక, పేదవారి కోర్కెఁబోలె. ౩౫౨

(౭-౧౦)

ఆ. "పుడమి నెవతె చిక్కిపోవుచున్న నదెల్ల
నీదుకోసమనుచు నియమమేమి?
నగుచు నడిగెదిట్లు! నామేను వేసవి
నిల్లె" యనుచుఁబల్కె యేడ్చె నింతి! ౩౫౩

(౭—౧౧)

తే. నీమదికి నింపుగానివన్నియును జేత
నైనయందాఁకఁ జేయక మానఁగలను;
నేనె నీకింపుగాకుంటినేనిఁ జెప్పు
మదియు నాచేతనున్నదే? యందకాఁడ! ౩౫౪

(౭—౧౫)

ఆ. అవయవముల పనుల నన్నిటి నీ పాడు
సిగ్గు జరుగకుండఁ జేయుఁగాని;
చెవులువినక యడ్డుసేయఁజాలకపోయెఁ
జూడు! పెద్దలున్న చోటఁగూడ! ౩౫౫

(౭—౧౬)

ఆ. ఇత్త్రి యొంటిదిరుగ నేగుచో లేడి పే
రాసతోడఁ జూచినట్టిచూపె,
మగువమీఁద మిగుల మక్కువగల చెంచు
జేని చేతివిల్లు క్రిందజార్చె. ౩౫౬

(౭—౧౭)

ఆ. చూరునుండి వాననీరు గాఱంగఁ బల
నష్టపెట్టి కొడుకు నాదుకొనెడుఁ
గాని, పాంథగృహిణి, కన్నీటి[illegible]లఁ
దాను దడుపుచుంట కానదకట! [illegible]

([illegible])

తే. పండుగకు దంచుచుండిన పిండి[illegible]
తెల్లఁబాఱిన చనుదోయి తెలు[illegible],
మోము తెలిదమ్మిచాటున గోముదేఱ
కలికిరాయంచ కవవోలెఁ గానవచ్చు. [illegible]

([illegible])

ఆ. ఇంక నెవరినైన నీచెంచుము[illegible]
జేరి యడిగిచూడు జంకతొల్గ ;
ఓయి దారికాఁడ! మాయింటి[illegible]
వంపఁడెపుడు జంకపదువుమీఁద. [illegible]

([illegible])

తే. నాకొడుకు తొల్లి యొక్క [illegible]
గొట్టఁగలవాఁడు [illegible],
అంపమోపులఁ గొనిపోవు [illegible]
చూడుమడవికి; కోడలి [illegible]

ఆ. వింధ్యగిరికి వలసవెడలెడు మాట లీ
పల్లెలోన నెత్తవలదు; రెడ్డి
కూపిరాడుచున్న; దొకవేళ బ్రతికి యీ
పలుకువినినఁ బ్రాణములను వదలు! ౩౬౧

(౭—౩౧)

ఆ. బుద్ధిసెప్పె రెడ్డి పుత్రునిబట్టి, ప్రా
ణములు వదలువేళ, 'నాదు పేరు
సెప్పుకొనుచు సిగ్గుచేటుగాఁ బల్లెలోఁ
బందబ్రదుకు బ్రదుకవలద'టంచు. ౩౬౨

(౭—౩౨)

ఆ. తేనెటీఁగ కాటుచే నాథు పెదవి వా
చినది చూచినంతఁ జెంచుగరిత,
ఈసుచేతఁ బల్కరించినఁ బలుకక
యొండు మ్రానిసీడ యండకరిగె. ౩౬౩

(౭—౩౪)

తే. జలజలన పాఱు సెలయేళ్ళ చప్పుడులను,
కడిగినట్లున్న బండలఁ, గడిమిపువ్వుల
నిండుదావుల, నర్తించు నెమలి గములఁ
గొండపల్లెలు మనసు నాఁకొలుపు మిగుల. ౩౬౪

(౭—౩౬)

ఆ. చెప్పనప్పుడు మొదలు చేమైనఁ దడిగాదు;
గోవు నేఁడుచూడు! గొల్లవాఁడు
మేపి బుజ్జగించు మెలపునఁ గడవల
కొలఁదిఁ బాలు పిదుకఁగలిగెనొక! ౩౬౫

(౨—౩౮)

ఆ. మూరుకొనును, దాఁకు, ముద్దాడు, నెదమీఁద
నిలిపికొనును, మేనఁబులకలెగయ,
తనకుఁగూర్చు మగువ నునుఁజెక్కిలినిబోలు
నిప్పపూవు, దారినేఁగువాఁడు. ౩౬౬

(౨—౩౯)

ఆ. కొండదరిని దగులుకొనియున్న పెనుఁబాము
పొరనుజూచి, యదిగో, కఱకుఁబెండఁ
జేరి వనగజంబు సెలయేటి నీరంచుఁ
దలఁచి తలను రిత్త త్రిప్పఁ బోఁకఁగ! ౩౬౭

(౨—౪౦)

తే. వెలగపండ్ల సుగంధము వలచి పాకి
పోయెదవు తేఁటి! తామరపూవు వదలి;
చిత్తరువులోని లక్ష్మినాశించు పాప
రునిపగిదిఁ, దాఁకినప్పుడెఱుంగఁ గలవు. ౩౬౮

(౨—౪౧)

క. ఆయెడనె పుట్టు నెప్పుడు,
నాయెడనే సాఁగు, సుద్దు లందేముగియున్;
ఓయత్త! యొక్కఁడేనా
ప్రియమగఁ డింతపెద్ద పల్లెకు నెల్లన్? ౩౧౯

(౨–౪౮)

క. ఏమాటలు మేమాడుదు
మామాటలె యూరివారు నాడుదు; రవియే
కోమలి! యాతఁడు పల్కిన
నేమో సౌఖ్యంబు మదికి నెచ్చుచునుండున్. ౩౨౦

(౨–౪౯)

ఆ. వలచినట్టి వారిచెలిమి సాధింపఁ డె
ట్లయిన సుఖమునందు నాసయేని;
ఎవరిమదికి నెది రుచించు వారికి దాన
లేదు సుఖముగాని దేది గాని. ౩౨౧

(౨–౫౦)

ఆ. చూచుచుంటి మేని చూపులఁ దన్నును;
తలఁచుకొన్నయపుడు తనువు మనసు;
చేరి పలుకు వేళఁ జెవులఁ దన్నును; నిత్య
రమ్యమూర్తిగాదె ప్రణయిజనము! ౩౨౨

(౨–౫౧)

తే. హృదయ ఫలకము మీఁద నేమేమి మనసు
ఆసయనియెడి కుంచెతో వ్రాసికొనునొ,
నవ్వుచును విధి దానినంతయును బట్టి
తుడిచివైచుచునుండు, బాలుఁడును బోలె. ౩౨౩

(౨—౫౮)

తే. వాని మాటెత్తఁ బులకలు వాఱు మేన;
కాలి సవ్వడి వినినంతఁ గరఁగె నలుక;
మొగము గన్నంత నడఁకెను; ముగుద! వాఁడు
కౌఁగిలించిన నేమికాఁగలనొ యింక! ౩౨౪

(౩—౫౯)

ఆ. వాలి బరువుచేత వంగిన లేఁగొమ్మ
కొనలఁ గాళ్ళు కుదురుకొనక జాఱ,
మ్రాఁకులందు నిలుచు, మఱల ఱెక్కల నిక్క
రించికొనుచుఁ బులుగు లెట్టకేని. ౩౨౫

(౨—౬౦)

ఆ. తిండి నీరుఁబెట్టి దండిగఁ గుక్కనా
చెడిపె యెంత చనవుచేసికొన్న
దదిగొ చూడు! మిండఁ డరుదేర నెదురేఁగె;
నింటి మగఁడు వచ్చెనేని మొఱఁగు! ౩౨౬

(౨—౬౧)

ఆ. ఉన్నదున్నయట్లె యూరియందఱి ముందు
చెక్కి పెద్దవిల్లు చిన్నఁజేయు
కొడుకుఁగాంచి, మగఁడు మడిసినప్పటి కన్న
మించుగాఁగ నేడ్చెఁ జెంచుతల్లి! ౩౭౭

(౭-౫౩)

తే. ఏమియెఱుఁగనివారము మేము; ప్రియుఁడు
పలుతెఱంగుల తళ్కుబెళ్కులను వలచు;
వేఱుగతియును లే; దింక వెడలుచుండు
కంటినీరెట్లు నిల్పుకోఁగలము? చెలియ! ౩౭౮

(౭-౬౪)

తే. చిలుక, ముక్కునఁ బొడుచుచోఁ జిట్లి మేన
నిండి యుండెడు మామిడిపండురసము
తోడఁబోవఁగఁ, దేంట్లును గూడిపాఱెఁ
దావిచేఁ గన్నుగానక దానివెంట. ౩౭౯

(౭-౬౬)

ఆ. ఇచట నేఁబరుండు; నిచ్చట నత్తగా;
రిచటఁ బరిజనంబు లెఱిఁగికొనుము;
రాత్రి నీకుఁగానరాదు; నాశయ్యపై
తప్పి పడెదవేమొ! దారికాఁడ! ౩౮౦

(౭-౬౭)

ఆ. ఎట్లు మేను పెంచె నిదియొక్కచో, తల
యెత్తిచూడు! మఱ్ఱివిత్తుమొలక!
ఇంత పెద్ద యడవి నితర వృక్షంబుల
న్నియును దీనిక్రింద నిలువవలసె! ౩౮౧
(౭—౭౦)

ఆ. ఎవరు సుగుణవంతు, లెవ్వరుదారు, లె
వ్వారు నేర్పుగల్గు వరవిదగ్ధు,
లట్టివారినెల్ల నరసి సేవించెదు;
పేదఱికమ! నీదు పెరిమయెంత! ౩౮౨
(౭—౭౧)

ఆ. ఎండు గుంటమిట్ట లేకమై, రాకలు
పోకలన్ని నిలిచిపోయి, చాల
నింతలోనె దారులెల్లను గోర్కుల
కైన దాఁటరాని వగును జూవె * ౩౮౩
(౭—౭౩)

క. ఊరక యల్గుట, క్షణమున
నూరడిలుట, టక్కులాడుచుందువని కడుఁ
దూరుట, నీమఱుఁగునఁ బలు
మాటేడ్పుట-యెల్ల స్నేహమార్గము కొడుకా!
(౭—౭౪)

---

* రాంబోవు వర్షాకాల వర్ణనమిది.

ఆ. రెండుచెవులఁ గ్రోలుచుండుఁ జిన్నది నీదు
పలుకులెల్ల జనుల కలకలమునఁ
గలిసియున్నఁగాని, కడఁకమై రాయంచ
పాలు నీటినుండి గ్రోలునట్లు. ౩౮౫

(౭-౭౬)

ఆ. ముగుద! ప్రియుని చరితముల నిట్టులడిగెదు
కుర్చ్చికుర్చ్చి; సిగ్గుగూడ లేక!
మరువమునకుఁ దావి మైయెల్ల నెలకొని
యుండఁ బువ్వులు లేక యున్ననేమి? ౩౮౬

(౭-౭౭)

ఆ. కావివన్నెయెల్లఁ గడచె నించుకఁ యైన
లేక; ముగుద! నమ్మలేవుగాని;
లేఁత చివురుటాకు లీలఁ గెంపైన నీ
కరయుగంబు నేల కడిగెదిట్లు? ౩౮౭

(౭-౭౮)

ఆ. అదిగో చూడు సుందరాంగి! నీరంతయు
ముగియఁ గురిసియుండు మొగిలుగములు
తోఁచె, నేకినట్టి దూదికుప్పలు వోలె,
కూడుకొన్న యుప్పుకొండలట్లు. ౩౮౮

(౭-౭౯)

ఆ. నడుమఁ గొంతయెండి నడకచేఁ, బంకంబు
రెండు ప్రక్కలందు నిండియుండఁ
బొలిచె రచ్చ, యూరితలమీఁదఁ బాపట
తీసియున్నయట్టి తెలుఁగు దోఁప. ౩౮౯

(౭-౮౨)

తే. ఇంటి కపరాహ్ణవేళలో నేఁగుదెంచి
నట్టి యల్లునికోర్కి రెండంతలయ్యె,
పెరటి జలదారిలోపలఁ బెండ్లికూఁతు
జలకమును దెల్పు గాజుల గలగలలకు. ౩౯౦

(౭-౮౩)

ఆ. ఇచ్చకములఁ జేతురెన్నెని; తమ పని
దీఱినంత మరలఁ దిరిగి కనరు;
వినుఁడు; కూళజనులు వీరు, కుక్కలవంటి
వారు; వీరి నమ్మవలదు మీరు. ౩౯౧

(౭-౮౪)

ఆ. పైరు కోర్కిమీఱి పండ శారదవేళఁ
బాడు నిచ్చకోలఁదిఁ బల్లెరైతు,
చక్కదంచినట్టి సన్నబియ్యముఁ బోలు
వన్నెగల్గు నిండు వెన్నెలలను. ౩౯౨

(౭-౮౯)

ఆ. మనుజలోకమందుఁ గనులును జెవులును
లేనివారి బ్రదుకు లెస్సచూవె!
తులువలైనవారి కలిమి పెంపొందుట
కనరు; వినరు కొండెగాండ్రి పలుకు. ౩౯౩

(౭—౯౫)

తే. ఎచట నుండిరో మూఁగలై యెల్లవారు
నాఁడు? వలదని తిట్టుచున్నారు నేఁడు-
విసము పోలిక నోర్వఁగ వసముగాక
యెల్లయొడలికి వలపుకై పెక్కుయుండ! ౩౯౪

(సిరి సుందరుఁడు. ౭—౯౬)

♦ ♦ ♦ ♦

తే. సంధ్యావార్పఁగ దోసిట జలమువట్టి
నపుడు గౌరీముఖాంబుజమందుఁ దోఁప,
మంత్రమంతయు నొకమాఱు మఱచి వట్టి
మోవిని గదల్చు శివునకు మ్రొక్కులిడుఁడు!

(హాలుఁడు(?) ౭—౧౦౦)

౩౯౫